AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 264 | శనివారం 1, జూన్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## ప్రజ్వల్ రేవణ్ణను అరెస్ట్ చేసిన సిట్

వివరాలు 2లో.

ఎట్టకేలకు మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణ అరెస్ట్ అయ్యారు. పలువురు మహి ళలపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరు పోలీసులు గురువారం అర్ధరాత్రి దాటాక అరెస్టు చేశారు.



## కో ఆపరేటివ్ బ్యాంక్ జిఎం నిమ్మగడ్డ వాణిబాల అరెస్ట్

వివరాలు 2లో.

డిపాజిట్ల పేరుతో రూ.200 కోట్లకు కుచ్చుటోపి పెట్టిన కేసులో ప్రధాన నిందితురాలు తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ నిమ్మగడ్డ వాణిబాలను హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆమె భర్త మెకా నేతాజీ తో పాటు అతని కుమారుడు శ్రీ హర్షను కూడా అరెస్ట్ చేశారు.



# హామీలన్నీ నెరవేర్చే బాధ్యత తనదే

### మంత్రి పొంగులేటి హామీ

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రణాళిక ప్రకారం నెరవేరుస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులతో సహా ఈ ప్రాంత సాగునీటికి కృషి చేస్తానని అన్నారు. పాలేరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని చెప్పారు. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత తనదన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సాగర్లో నీరు లేకున్నా పాలేరు రిజర్వాయర్ ద్వారా అందించే ప్రయత్నం చేస్తానని అన్నారు.





# ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ జరిపించాలి

- కెసిఆర్ అవినీతి, అక్రమాలపై చర్యలు
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో బిజెపి డిమాండ్

వివరాలు 2లో


ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరా పార్క్ వద్ద బీజేపీ నేతలు ధర్నా చేపట్టారు. ఈ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చుతోందని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, వెంటనే సీబీఐకు అప్పగించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అసలైన నిందితులను పట్టుకునే ప్రయత్నం చేయడం లేదని, దీనంతటికీ కీలక సూత్రధారి మాజీ సీఎం కేసీఆరే అని విచారణలో తేలిందని అన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న అమిత్ షా దంపతులు

**తిరుమల, అక్షిత ప్రతినిధి :**

మరో నాలుగు రోజుల్లో ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే రాజకీయ ప్రముఖులంతా దైవ దర్శనం చేసుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. తన సతీమణి సోనాల్ షాతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. మహాద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించిన అమిత్ షా దంపతులు.. శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. అమిత్ షా దంపతులకు ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గత కొద్ది రోజులుగా అమిత్ షా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కశ్మీర్ నుంచి తమిళనాడు వరకూ పర్యటించిన ఆయన ఎన్నికల ప్రచారం ముగియడంతో తిరుమల శ్రీవారి సన్నిధిలో గడపాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల తుది విడత ప్రచారం ముగియడంతో గురువారం సాయంత్రం 6.15 గంటలకు అమిత్ షా దంపతులు రేణిగుంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమలకు చేరుకున్నారు. రాత్రికి వకుళామాత అతిథిగృహంలో బస చేశారు. శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించునున్నారు.



## దశాబ్ది ఉత్సవాల కోసం మెరుగులు

వార్త 2లో



# లౌంగిక దౌర్జాన్యాల కేసులో మాజీ ప్రధాని మనవడు

## ఏప్రిల్‌లో పరారీ..మేలో ప్రత్యక్షం

## ప్రజ్వల్ రేవణ్ణను అరెస్ట్ చేసిన సిట్

**బెంగళూరు, అక్షిత ప్రతినిధి :**

ఎట్టకేలకు మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణ అరెస్ట్ అయ్యారు. పలువురు మహిళలపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరు పోలీసులు గురువారం అర్ధరాత్రి దాటాక అరెస్టు చేశారు. జర్మనీ నుంచి బయలుదేరిన ఆయన బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన వెంటనే సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను భారీభద్రత మధ్య విచారణ నిమిత్తం సీఐడీ కార్యాయానికి తరలించారు. మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు అయిన ప్రజ్వల్ రేవణ్ణ.. ఎన్డీయే కూటమి తరఫున హాసన నుంచి ఎంపీగా బరిలోకి దిగారు. పలువురు మహిళలపై ఆయన లైంగిక దాడి చేసినట్లు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో ఆయన గత ఏప్రిల్‌లో దేశం విడిచి పరారయ్యారు. ఇప్పటివరకు రేవణ్ణపై మూడు కేసులు నమోదు అయ్యాయి. ఆయన జాడ కోసం బెంగళూరు పోలీసులు ముమ్మరంగా గాలించారు. ఆయనపై నాలుగుసార్లు నోటీసులు, ఒక అరెస్టు వారెంటు, బ్లూ కార్నర్, రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. దౌత్య పాస్‌పోర్టు రద్దు చేసేందుకు కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు చేపట్టింది. విచారణకు హాజరు కావాలని ఆయన తండ్రి హెచ్‌డీ రేవణ్ణ, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ బహిరంగానే కోరారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసుల విచారణకు సహకరిస్తానని, మే 31న 'సిట్' ముందు హాజరవుతానని ఇటీవల తొలిసారి వీడియో సందేశంలో రేవణ్ణ పేర్కొన్నారు. మరోవైపు బెంగళూరు కోర్టులో రేవణ్ణకు ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు తిరస్కరించింది.

# ప్రజలకు 200 కోట్ల కుచ్చుటోపీ

## కో ఆపరేటివ్ బ్యాక్ జీఎం నిమ్మగడ్డ వాణిబాల అరెస్ట్

## భర్త నేతాజీ, కుమారుడు శ్రీహర్ష కూడా అరెస్ట్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

డిపాజిట్ల పేరుతో రూ.200 కోట్లకు కుచ్చుటోపి పెట్టిన కేసులో ప్రధాన నిందితురాలు తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ నిమ్మగడ్డ వాణిబాలను హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆమె భర్త మెకా నేతాజీ తో పాటు అతని కుమారుడు శ్రీ హర్షను కూడా అరెస్ట్ చేశారు. తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకులో పనిచేసే 140 మంది ఉద్యోగులను వాణి బాల మోసం చేశారు. ఆమె మాటలు నమ్మిన ఉద్యోగులు 26 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టారు. ఈ డబ్బు మొత్తాన్ని వాణి బాలకు చెందిన ప్రియాంక ఎంటర్ ప్రైజెస్‌లో డిపాజిట్ చేశారు. శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ పేరుతో అబిడ్స్‌లోని తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న నిమ్మగడ్డ వాణి బాల సుమారు 532 మంది నుంచి డిపాజిట్లు వసూలు చేశారు. ఆమె భర్త మేక నేతాజీ, కొడుకు మేక శ్రీహర్షలు డిపాజిట్ల సేకరణ చేశారు. నెలకు 24 శాతం రిటర్న్ ఇస్తామని నమ్మబలికారు. మొత్తం 532 మంది నుంచి డిపాజిట్లు వసూలు చేసి ఆ డబ్బులు తీసుకొని పరార్ అయ్యారు. దీంతో వాణి బాలను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. విషయం బయట పడడంతో బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ సీసీస్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో వాణి బాల చిట్ ఫండ్ కంపెనీ, శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్‌పై పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టారు. సుమారు రూ. 200 కోట్ల స్కామ్ జరిగినట్లు గుర్తించారు. ప్రధాన నిందితురాలు నిమ్మగడ్డ వాణిబాలతో పాటు ఆమె భర్త, కొడుకును అరెస్ట్ చేశారు.

# ఎసిబి వలలో లంచావతారులు

## నలుగురు నీటిపారుదలవాఖ అధికారుల అరెస్ట

## ఓ అధికారం కోసం రాత్రంతా గాలించి పట్టివేత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నీటిపారుదల శాఖలో నలుగురు అధికారులు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారు. ఓ దస్త్రం ఆమోదానికి సంబంధించి రంగారెడ్డి జిల్లా ఎస్‌ఈ కార్యాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్‌లను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం డిమాండ్‌కు సంబంధించి కీలక అధికారి ఒకరు త్రుటిలో తప్పించు కోవడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగింది. ఆయన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన అధికారులు పొద్దుపోయే వరకు సోదాలు కొనసాగించారు. సుమారు 4 గంటలు శ్రమించి నాలుగో వ్యక్తిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకుని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... నీటిపారుదల శాఖ రంగారెడ్డి జిల్లా ఎస్‌ఈ కార్యాలయం అధికారుల్ని ఓ దస్త్రం ఆమోదం కోసం ఓ వ్యక్తి ఆశ్రయించారు. ఇక్కడే ఈఈగా పనిచేస్తున్న భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్ ముగ్గురూ రూ.2.5 లక్షలు లంచం ఇస్తే ఆమోదిస్తామని డిమాండ్ చేసినట్లు తెలిసింది. అంగీకరించిన వ్యక్తి తొలుత రూ.1.5 లక్షలు ముట్టజెప్పారు. ఇంకో రూ.లక్ష ఇవ్వాల్సి ఉంది. దీన్ని గురువారం సాయంత్రం ఈఈ కార్యాలయంలోనే తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఈలోపు బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో వారు నిఘా పెట్టారు. నీటిపారుదల శాఖ అధికారులు రాత్రి 8 గంటల సమయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం తీసుకోవడంలో కీలకపాత్ర పోషించిన అధికారి అప్పుడే అక్కడి నుంచి వెళ్లిపోయారు. సుమారు 4 గంటల పాటు ఆయన ఆచూకీ కోసం శ్రమించిన ఏసీబీ అధికారులు ఎట్టకేలకు పట్టుకున్నారు. అలాగే నాంపల్లిలోని నీటిపారుదల శాఖలో ఏసీబీ సోదాలు ముగిశాయి. నలుగురు నిందితులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. నాంపల్లిలోని రెడ్‌హిల్స్ ఉన్న నీటిపారుదల శాఖ ఆఫీసులో గురువారం రాత్రి ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నికేశ్‌లు లంచం తీసుకుంటుంగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదే సమయంలో లంచం డిమాండ్‌కు సంబంధించిన కీలక అధికారి పరారీ కావడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగుతున్నది. రాత్రి నాలుగు గంటలపాటు శ్రమించి నాలుగో వ్యక్తిని అధికారులు పట్టుకున్నారు.

# ఆయుధాలు ఉన్నవారు వివరణ ఇవ్వాలి: సిపి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో లైసెన్స్‌డ్ ఆయుధాలపై సీపీ తరుణ్ జోషి దృష్టి సారించారు. లైసెన్స్‌డ్ ఆయుధాలకు సంబంధించి పలు ఫిర్యాదులు రావడంతో కమిషనరేట్ పరిధిలోని మల్కాజిగిరి జోన్లో ఆయుధ లైసెన్సులు కలిగిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఆయుధ లైసెన్స్, ఆయుధాలు కలిగి ఉన్న వారు, వాటిని రెన్యూవల్ చేసుకోదలచుకున్న వారు, ఆయుధాలు తమకు ఎందుకు కావాలో అన్న విషయంపై కమిషనర్ కార్యాలయానికి వచ్చి వివరణ ఇవ్వాలని కోరారు. ఆయుధ లైసెన్స్‌లు ఉన్న వారు 30 రోజుల్లోగా కమిషనర్ కార్యాలయంలో హాజరై వివరణ ఇవ్వని పక్షంలో ఎలాంటి నోటీసులు లేకుండా ఆయుధ లైసెన్స్‌లను రద్దు చేస్తామని సీపీ హెచ్చరించారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ జరిపించాలి

## కెసిఆర్ అవినీతి, అక్రమాలపై చర్యలు

## ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో బిజెపి డిమాండ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరా పార్క్ వద్ద బీజేపీ నేతలు ధర్నా చేపట్టారు. ఈ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చుతోందని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, వెంటనే సీబీఐకు అప్పగించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అసలైన నిందితులను పట్టుకునే ప్రయత్నం చేయడం లేదని, దీనంతటికీ కీలక సూత్రధారి మాజీ సీఎం కేసీఆరే అని విచారణలో తేలిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో అనేక సంచలనాత్మక విషయాలు బయటపడుతున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. అయినా కేసు వ్యవహారం పట్టనట్లు రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరిస్తోందన్నారు. తప్పు చేస్తే జైలుకు పంపిస్తామని చెప్పిన సీఎం రేవంత్... ఇన్ని సంచలనాత్మక విషయాలు బయటకు వస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం స్కామ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీక్‌పై చర్యలు ఏవన్నారు. పోలీసు అధికారులు, కేసీఆర్ ప్రమేయంతో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని నిందితుడు వాంగ్మూలంలో చెప్పారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మాఫియా నడిపించారని మండిపడ్డారు.రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాల ఫోన్లు, చివరికి జడ్జిల ఫోన్లూ ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ బాధితుడిగా ఉన్న రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలన్నారు. అధిష్ఠానం ఒత్తిడికి లొంగిపోయారా? అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అక్రమ సంపాదనను తరలించి పోలీస్ వ్యవస్థను కేసీఆర్ దుర్వినియోగం చేశారన్నారు. కేసీఆర్, హరీశ్ రావు డైరెక్షన్‌లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు పోలీస్ అధికారులు చెప్పారన్నారు. ఇంత స్పష్టంగా తెలుస్తున్నా ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందని ఎంపీ లక్ష్మణ్ జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేల కొనుగోలు ఫేక్ సినిమా డ్రామా అని తానే ముందే చెప్పానన్నారు. 'లిక్కర్ కేసులో కవితను గట్టెక్కించేందుకు ఎమ్మెల్యేల కేసు బయటకు తీసుకొచ్చారు. దారుణమైన స్థితికి కేసీఆర్ దిగజారిపోయారు. రేవంత్‌పై ఢిల్లీ పెద్దల ఒత్తిడి ఉంది. లేదంటే వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్ర దారులపై చర్యలు తీసుకోవాలి. కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నేతలంతా డిమాండ్ చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కీలక వ్యక్తులపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకు అప్పగించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మాఫియా నడిపించారని మండిపడ్డారు.వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్ర దారులపై చర్యలు తీసుకోవాలి. కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలి' అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# ఉద్యోగుల జీవితాలతో చెలగాటం

## కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుపై మౌనం

## ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని వైనం

## ఉద్యోగులకు లేని పెన్షన్ ప్రజాప్రతినిధులకు ఎందుకు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**


కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు కోరుతూ ప్రభుత్వోద్యోగులు ఉద్యమం దేశవ్యాప్తంగా ఆందోళనచేస్తున్నా పట్టించుకోని మొద్దు నిద్రలో ప్రభుత్వాలు ఉన్నాయి. కనీసం తెలుగు రాష్ట్రాల్లో అయినా ఈ సమస్యకు పరిష్కారం కనుగొని ఉంటే బాగుండేది. ఇందులో టీచర్లు కూడా ఉన్నారు. దేశానికి దిశానిర్దేశం చేస్తున్న టీచర్లకు మన్నశ్శాంతి లేకుండా పాఠాలు చెప్పడం సాధ్యమా అన్నది ఆలోచన చేయాలి. 2004 జనవరి 1 నుంచి నూతన పెన్షన్ పథకం పేరుతో సిపిఎస్‌ను అమల్లోకి తెచ్చింది. అనంతరం యుపిఎ-1 సర్కారు పిఎఫ్ఆర్‌డిఎకి చట్టబద్ధత కల్పించారు. ప్రజాప్రతినిధులకు పెన్షన్లు, సౌకర్యాలు కల్పించుకుంటున్న దశలోఉద్యోగుల పట్ల నిర్దయగా వ్యవహరించడం ఎంతవరకు సమంజమో ఆలోచన చేయడం లేదు. సిపిఎస్ రద్దు కోరుతూ అఖిల భారత స్థాయిలో ఇప్పటికే తీవ్రస్థాయి లో సమ్మెలు జరిగాయి. సిపిఎస్ పరిధిలో దేశ వ్యాప్తంగా 56 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. రాష్ట్ర స్థాయిలో ఐక్య ఉద్యమాలు జోరందుకున్నాయి. వివిధ స్థాయిల్లో ధర్నాలు, సదస్సులు, చలో అసెంబ్లీ తదితర రూపాల్లో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాలు తమ భవిష్యత్తుపై ప్రభుత్వాన్ని నిలదీస్తు న్నాయి. ఉద్యోగులు రిటైరయ్యాక గౌరవ ప్రదంగా కనీస జీవనం సాగించడానికి ప్రభుత్వాలు పూచీ పడటం కనీస ధర్మం. సుప్రీం కోర్టు సైతం అదే చెప్పింది. పెన్షన్ అనేది సామాజిక భద్రతాంశం. ఖజానాకు భారం అన్న పేరుతో దాన్ని ప్రభుత్వాలు వదిలించు కోవాలను కోవడం సరికాదు. ఉద్యోగుల ఆందోళనల ఫలితంగా కేంద్రం గ్రాట్యుటి ఉత్తర్వులిచ్చింది. ఎపి సైతం గ్రాట్యుటి, కుటుంబ పెన్షన్‌కు అవకాశం కల్పించినా ఉద్యోగులు దాచుకున్న మొత్తాన్నీ తిరిగి ఇవ్వాలని మెలిక పెట్టింది. సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగులు ఐక్య ఉద్యమాలు నిర్మించినప్పుడే ప్రభుత్వాలు దిగి వస్తాయని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇరు రాజధానుల్లో వరుసగా నిరసన ప్రదర్శనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం తప్ప చేసిందేమీ లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పోరాటాలు అణచివేయడం తప్ప సమ్యలను పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు. వీంతా బలమైన ఐక్యసంఘటనలుగా ఏర్పడి పోరాడుతూనే ఉన్నారు. సిపిఎస్ అమల్లోకొచ్చి దశాబ్దంన్నర కావస్తోంది. ప్రస్తుతం ఎపిలో అధికార, ప్రతిపక్షాలుగా ఉన్న టిడిపి, వైసిపిలు దానికి అనుకూలంగా నిలిచాయి. 2004 సెప్టెంబర్ నుంచే ఆంధప్రదేశ్‌లో వైఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తెచ్చి మరీ సిపిఎస్‌ను అమల్లో పెట్టింది. వామపక్షాలు అధికారంలో ఉన్న కేరళ, త్రిపుర, బెంగాల్‌లో మాత్రమే అప్పుడు సిపిఎస్ అమలు కాలేదు. సిపిఎస్ అనేది ఉద్యోగులకు ఏ మాత్రం భరోసా లేని గందరగోళ వ్యవహారం. ఉద్యోగుల జీతాల్లో నెలకు పదిశాతం మినహాయించుకొని అంతే మొత్తంలో ప్రభుత్వం తన వాటాను జత చేస్తుంది. వాటితో ఉద్యోగులు రిటైరయ్యాక పెన్షన్ ఇస్తారు. పెన్షన్ ఎంత వస్తుందో తెలీదు. కనీస సమాచారం ఇచ్చే కార్యాలయం రాష్ట్రంలో లేదు. పైపెచ్చు సిపిఎస్ నిధులను షేర్ మార్కెట్‌లో పెడతారని సమచారం. ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో ఏ క్షణం షేర్ మార్కెట్ పుంజుకుంటుందో ఏ క్షణం కుప్పకూలుతుందో తెలీదు. రిటైరయ్యాక ఉద్యోగులు దాచుకున్న సొమ్మును తీసుకోవాలంటే 30 శాతం ఆదాయపన్ను కట్టాలనడం మరీ దారుణం. సిపిఎస్ పర్యవసానాలు ఇంత ఘోరంగా ఉన్నందునే ఉద్యోగుల్లో అంతకంతకూ ఆందోళనలు పెల్లుబుకుతున్నాయి. వీటిపై దృష్టి సారించి ఓ నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే.

# సర్వాంగ సుందరంగా ట్యాంక్‌బండ్

## దశాబ్ది ఉత్సవాల కోసం మెరుగులు

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆ ప్రాంతాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పూల మొక్కలతో అలంకరిస్తున్నారు. జూన్ 2న ఉదయం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై దశాబ్ది అవతరణ దినోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరవుతారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా ప్రత్యేక అతిథిగా వస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామీణ కళారూపాలతో ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ప్రధాన వేదికపై పలు శాస్త్రీయ, జానపద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాష్ట్ర అధికారిక గీతం 'జయజయహే తెలంగాణ'పై పోలీసు సిబ్బంది ప్రదర్శన చేపడతారు. ఉత్సవాలకు పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో భద్రత, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రతువులో రహదారులు, భవనాలు, బల్దియా, హెచ్‌ఎండీఏ, జలమండలి, విద్యుత్తు, పర్యాటక, సమాచార, అగ్నిమాపక, పోలీసు తదితర శాఖలు నిమగ్నమయ్యాయి. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు అందుబాటులో ఉంటాయి.



# విశ్వాసం ఉంటే ఇంట్లోనే ధ్యానం చేయొచ్చు

## బహిరంగంగా ధ్యానంతో ప్రజాధనం వృధా

## ఈ ఎన్నికల్లో ప్రజలు ఇండియా కూటమికే ఓటు

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భరోసా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కన్యాకుమారిలోని ధ్యానమందిరంలో జూన్ 1వ తేదీ వరకూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్యానంలో కూర్చోనుండటంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం విమర్శలు గుప్పించారు. రాజకీయాలను మతంతో ముడిపెట్టడం సరికాదన్నారు. భగవంతుడి మీద అంతగా విశ్వాసం ఉంటే ఆ ధ్యానం ఏదో ఇంట్లోనే కూర్చుని చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. దీనికి ఇంతగా ప్రచారం చేసుకోవాలా అని మండిపడ్డారు. రాజకీయాలు, మతం రెండింటినీ ఒకే గాట కట్టరాదు. వేర్వేరుగానే వాటిని ఉంచాలి. ఒక మతానికి చెందిన వ్యక్తి మీతో ఉండొచ్చు, మరొకరు మీకు దూరంగా ఉండొచ్చు. మతపరమైన భావోద్వేగాలను ఎన్నికలతో ముడిపెట్టరాదన్నారు. మోదీ కన్యాకుమారి వెళ్లి డ్రామా అడబోతున్నారు. ఇందుకోసం భారీగా పోలీసు అధికారులను విధుల్లో ఉంచాల్సి వస్తుంది. తద్వారా ఎంతో ప్రజాధనం వృథా అవుతుంది. మీరు చేసే 'షో' వల్ల దేశానికి కీడు జరుగుతుంది. మీకు భగవంతుడి మీద విశ్వాసం ఉంటే ఆ పనేదే ఉంట్లోనే చేసుకోవచ్చని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఏమి చెప్పినప్పటికీ దేశ ప్రజలు మాత్రం ఆయన నాయకత్వాన్ని అంగీకరించరాదనే నిర్ణయానికి వచ్చినట్టు ఖర్గే తెలిపారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఈ ఎన్నికల్లో ప్రధానాంశాలుగా ఉన్నాయన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వంటి అంశాలు ప్రజల మనసుల్లో ఉన్నాయి. ఆంధ్రాలో బీజేపీ కొన్ని సీట్లు గెలుచుకోవచ్చు, కానీ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్ ఉంది. యూపీలో కూడా కూటమి కారణంగా మాకు మరిన్ని సీట్లు వస్తాయని ఆయన చెప్పారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. రిజర్వేషన్లకు చరమగీతం పాడాలని బీజేపీ అనుకుంటున్నట్టు ప్రజలు గ్రహించారని ఖర్గే చెప్పారు. వారి ఉద్దేశం మంచిదైతే 30 లక్షల కేంద్ర ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసేవారని, వాటిలో సగం ఉద్యోగాలు పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు వచ్చేవని అన్నారు. 1982లో 'గాంధీ' సినిమా వచ్చేంత వరకూ ప్రపంచానికి గాంధీజీ గురించి తెలియదంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే మండిపడ్డారు. గుజరాత్‌కు చెందిన వ్యక్తికే గాంధీజీ గురించి తెలియదంటే ఏమి చెప్పాలి? జాతిపిత గాంధీజీ గురించి మీరు ఎందుకు ప్రమోట్ చేయలేదు అని ప్రశ్నించారు. మీరు గుజరాతీ కూడా. మీకు గౌరవం ఇస్తున్నాం. మీరు మాత్రం గాడ్సే ఐడియాలజీతో వెళ్లాలనుకుంటున్నారు అని ఖర్గే నిశిత విమర్శ చేశారు.

# ప్రజా సమస్యలు పట్టవు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్న పట్టింపు లేని అదికారులు ...కార్పొరేటర్ సురేష్ జోషి







**వరంగల్, అక్షిత బ్యూరో:**

అధికారుల నిర్లక్ష్యం. కార్పొరేటర్ల మాట బేకతారు.నీటి కరువుతో డివిజన్ ప్రజల ఇబ్బంది, ప్రజలు ఆందోళన. చెందుతున్న బల్దియా అదికారులు పట్టించుకోవడం లేదని,స్వచ్ఛ ఆటో లు చెత్త సేకరణ బండ్లు చిన్న సమస్య తలెత్తిన కార్కాన కే పరిమితం చేస్తూ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజా ప్రతినిధుల వినతులు సైతం బేఖాతరు చేస్తున్నారని 13 వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రతినిధి గా సేవలు చేద్దామంటే అదికారులు కనీసం పట్టించు కోవడం లేదనీ మా కార్పొరేటర్ల పరిస్థితి ఇలా ఉంటే ఇక సామాన్య జనాల మౌలిక వసతులు వినే నాథుడు ఎక్కడ అని వాపోతున్నారు నగర ప్రజలు.తన డివిజన్ లోనిమెయిన్ రోడ్ లో లికేజీలు,గల్లీలలో లికేజీలు గత ఆరు నెలలు పరిష్కరించాలని పదే పదే కోరినా,మీటింగ్ ల పేరుతో అధికారులు పనిచేయడం లేదు.వర్షాకాలం ముందు పెద్ద నాళాలు ఇప్పటికే సాఫ్ చేయాల్సి ఉండగా అది చేయలేదనీ. నల్లరాని సమయంలో కనీసం బోర్ నీళ్లు వాడుకుందాం అనుకుంటే బోర్లు రిపేర్ చేయడం లేదనీ, దానికి సంబందించిన సామాన్లు లేవని దాటవేస్తున్నారనీ.

అక్రమంగా కట్టక్రింద 40 ఫీట్ల రోడ్లో కొందరు ఇండ్ల నిర్మాణం చేస్తున్నారనీ ఇట్టి విషయం సంబందించిన అధికారులకు తెలియపరచిన పట్టించుకోవడం లేదమీ.40 ఫీట్ల దారి కాస్త 20 ఫీట్లకు చేరేలా ఉందనీ.చిన్నవడ్డేపెల్లి చెరువు పరిస్థితి కూడా అలనే ఉందనీ.పై సమస్యలకు సంబందించిన అధికారులు ఇకనైనా ప్రజల సమస్యల పై దృష్టి సారించి,నిర్లక్ష్యం వైఖరిని వీడనాడి, ప్రజాప్రతినిధుల మాటను పక్కన పెట్టకుండా సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు మరొక్క సారి విన్నవించుకుంటున్నాననీ అన్నారు.

# సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని, పదవీవిరమణ చేస్తున్న ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఎస్. ఐ మునిరూల్లా, ఏ. ఎస్. ఐలు సమ్మలాల్, శ్యామ్ సుందర్, సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ యాకుబ్ రెడ్డిలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని, నేటి తరం పోలీసులకు వీరు స్పూర్తిగా నిలుస్తారని. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్య పరి రక్షణకై నిరంతరం వ్యాయామం, యోగ సాధన చేయాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమములో ట్రైనీ ఐ. పి ఎస్ శు భం నాగ్,అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ అనంతరయ్య, ఆర్.ఐలు శ్రీధర్, స్పర్జన్‌రాజ్, చంద్రశేకర్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌కుమార్‌తో పాటు పదవీవిరమణ పోందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# కూతురు పుట్టినరోజు వేడుకల సందర్భంగా తండ్రి రక్తదానం




**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలో ఎవన్ బ్లడ్ డొనేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ నజీర్ తమ కుమార్తె షేక్ నజీమా పుట్టిన రోజు వేడుకల సందర్భంగా కోదాడ తిరుమల బ్లడ్ బ్యాంక్ నందు శుక్రవారం రక్త దానం చేశారు .ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ యువత పుట్టినరోజు వేడుకలు తమ తమ తల్లితండ్రుల సన్నిధిలో జరుపుకోవాలని కుటుంబీకులతో బంధువులతో ఎంతో ఆనందంగా జరపుకోవలసిన పుట్టిన రోజు వేడుకలు నేటి కాలంలో యువత రోడ్లపై ,పార్కులలో క్లబ్బులలో, రెస్టారెంట్లలో వైన్స్ లల్లో ఇలా బహిరంగ ప్రదేశాల్లో జరుపుకోవడం న్యూసెన్స్ గా మారటమే కాకుండ యువత ప్రాణాలు కూడా పోయిన సంఘటనలు ఎన్నో చూస్తున్నామన్నారు అలాంటి ప్రమాదకర మైన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోకూడదని వారు సూచించారు యువత జన్మదిన వేడుకను మంచి సేవా కార్యక్రమాల లో తన స్తోమతను బట్టి సమాజ సేవ లో పాలుపంచుకోవాలని అన్నారు తన కూతురు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం అన్నదానాలు ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# భర్త వేధింపులు తాళలేక మహిళా ఆత్మహత్య

గరిడేపల్లి అక్షిత న్యూస్.

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కుతుబ్షాపురం లో మహమ్మద్ ఫర్జానా అనే మహిళ గురువారంమధ్యాహ్నం ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సమాచారం వివరాలు ఇలా ఉన్నాయి. గరిడేపల్లి మండలం కుతుబ్షాపురం నకు చెందిన మహమ్మద్ ఫర్జానా తన భర్త మహమ్మద్ బాబా గత కొంతకాలంగా మృతురాలిని శారీరకంగా మానసికంగా వేధిస్తుండడంతో అతని వేధింపులు భరించలేక జీవితంపై విరక్తి చెంది తన ఇంటిలో చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని మరణించినది. పెన్ పహాడ్ మండలం పొట్లపహాడ్ గ్రామానికి చెందిన మృతురాలి తల్లి సయ్యద్ సైదా బీ ఫిర్యాదు మేరకు ఆమె భర్త పై కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుంది అని యస్ ఐ ఈట సైదులు తెలిపినారు. మృతురాలికి ఇద్దరు కుమారులు కలరు.

# తెలంగాణ రాష్ట్ర హెూటల్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా శ్రీనివాస్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ. రాష్ట్ర హెూటల్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా జిల్లా కేంద్రాన్ని చెందిన పనుగంటి శ్రీనివాస్ భవాని ఎన్నికయ్యారు. శుక్రవారం సికింద్రాబాద్లోని సప్తగిరి హెూటల్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర హెూటల్ అసోసియేషన్ సమావేశంలో శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలన్నారు. వినియోగదారుల మన్ననలు పొందేల హెూటల్ నిర్వహించాలన్నారు . జిల్లా కేంద్రంలో భవాని మేస్ స్థాపించి ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు రుచికరమైన భోజనాన్ని అందించడంతోపాటు పలు సేవా కార్యక్రమాల్లో కూడా ముందున్నానని తెలిపారు. హెూటల్లో మిగిలిన భోజనాలను పదార్థాలను రోడ్డు వెంట ఉన్న బిక్షగాళ్లకు, యాచకులకు అందించి సేవా కార్యక్రమంలో.ముందుండాలన్నారు .నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతునన్నారు. నా ఎన్నిక కు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు సద్ది వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు గందేశ్వర్ వేణుగోపాల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్: సిపి అంబర్ కిషోర్ ఝా, కలెక్టర్ ప్రావీణ్య

## విత్తన డీలర్లకు అవగాహన కార్యక్రమం




**వరంగల్, అక్షిత బ్యూరో:**

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యలు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ పి ప్రావిణ్య పోలీస్ కమిషనర్ ఝా తో కలిసి జిల్లాలోని విత్తన డీలర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు రాబోయే వానాకాలం సీజన్ కు సంబంధించి రైతాంగానికి నాణ్యతతో కూడిన విత్తనాలు అమ్మాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా నకిలీ విత్తనాల బారిన పడకుండా డీలర్లు సహకరించాలన్నారు. అమ్మకాలకు సంబంధించిన బిల్లులు ఇవ్వాలని ఎం ఆర్ పి రేటు కంటే ఎక్కువ అమ్మకూడదని, లేబుల్ లేకుండా అమ్మ కూడానని సూచించారు. అనుమతి లేని విత్తనాలు, విత్తనాలు మార్కెట్ లోనికి రాకుండా నివారించేందుకు వ్యవసాయ, పోలీస్, రెవిన్యూ శాఖ అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్సు బృందాలను ఏర్పాటు చేశామన్నారుకమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ డీలర్లు అందరూ వ్యవసాయ, పోలీస్ శాఖలకు సహకరించాలని, రైతులకు మేలు చేయాలన్నారు. ముఖ్యంగా చట్టం గురించి అందరూ తెలుసుకోవాలని, విత్తనాలు అక్రమంగా నిల్వ చేసిన, రవాణా చేసిన, లూజుగా అమ్మిన జరిమానా తో పాటు శిక్షకు కూడా గురికావాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే ఇద్దరిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ సమావేశంలో అదనపు సంధ్యారాణి, డిసిపి లు అబ్దుల్ బారి, రవీందర్, ఏసీపీ లు తిరుపతి, కిరణ్ కుమార్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాల్ ఏ డి ఏ సురేష్ కుమార్, వ్యవసాయ అధికారులు, జిల్లా విత్తన డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంత రైతుల కోసం పశువుల సంతను పున ప్రారంభించాలి

చేర్యాల,మే 31 అక్షిత ప్రతినిధి: ఈ ప్రాంత రైతుల కోసం చేర్యాల పశువుల సంతను పున ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కోరారు. శుక్రవారం కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ.. సుమారు 70 ఏళ్ల క్రితం ఏర్పడిన పశు వుల అంగడి స్థలాన్ని ఓ మాజీ ఎమ్మెల్యే కబ్జా చేయడంతో, చేర్యాల ప్రాంత ప్రజలు, అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి అంగడి సంతా స్థలాన్ని కబ్జా నుండి విడిపించామని గుర్తు చేశారు. ఒకప్పుడు తాలూకా కేంద్రంగా నియోజకవర్గ కేంద్రంగా ఉన్న చేర్యాల రోజురోజుకు అస్తిత్వాన్ని కోల్పోవడంతో పాటు ప్రతి మంగళవారం నిర్వహించే పశువుల సంతాను కూడా కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పశువుల సంతలో దూర ప్రాంతాల నుండి వచ్చే రైతులు పశువులను, విత్తనాలను మరియు వ్యవసాయ పనిముట్లను విక్రయించేవారని గుర్తు చేశారు. వర్షాకాల సమయంలో చేర్యాల్లో పశువుల సంత లేక, రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి పశువులను, ఇతర సామాగ్రిని కొనుగోలు చేయవలసి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల కోసం తిరిగి చేర్యాల పశువుల సంతను పున ప్రారంభించాలని అధికారులను ఆయన కోరారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి బండారి సిద్ధులు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్ తదితరులు ఉన్నారు.




# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి. రొండి శ్రీనివాస్



**అక్షిత ప్రతినిధి మాడుగుల పల్లి :**

మండలంలోని ఇసుక బావి గూడెంలో నూతన పార్టీ జెండా నిర్మాణం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ఇంకా పలు రకాల ఎన్నికల హామీలు ఇచ్చి ప్రజల ఆశీర్వాదంతో గద్దెని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎక్కడం జరిగింది. కానీ కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్ని రకాల గృహాల 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఇచ్చింది. కానీ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానన్న ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయని పరిస్థితి పేదవాడికి డబల్ బెడ్ రూమ్ ఇచ్చే పరిస్థితి కనబడతలేదు అలాగే రైతు రుణమాఫీ ఏ విధంగా చేస్తారో ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ రూపొందించలేదు. మహిళలకు 2500 ప్రతినెల ఇస్తా అని చెప్పి ఇంతవరకు ఎలాంటి కార్యాచరణ రూపొందించకపోవడం సిగ్గుచేటు ఈ విధంగా చూసినప్పుడు ఎన్నో హామీలను ఎరచూపి గద్దినెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం లోక్సభ ఎన్నికల పేరుతోటి ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతోటి కాలయాపన చేస్తున్నది. కానీ ఎన్నికల హామీలను నెరవేర్చే పనిలో లేనట్లు కనబడుతున్నది ఇదే పద్ధతి కొనసాగితే భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ కార్యాచరణ చేపట్టి ప్రజా పోరాటాల ద్వారా ప్రజలకు అండదండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన,సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కృష్ణారెడ్డి,విద్యాసాగర్ రెడ్డి, ఏసోబు, బిక్షం , వనమ్మ, సరిత,రాములు, వెంకట్ రెడ్డి,పర్వతాలు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 81వ జయంతి వేడుకలు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**


సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ 81వ జయంతి వేడుకలు ఖమ్మం జిల్లా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో స్థానిక మాత శిశు చిన్నపిల్లల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసి వారి నడుమ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు జిల్లా అధ్యక్షులు దేవభక్తుని కిషోర్ బాబు నగర అద్యక్షులు మునగాల బాలు సత్తుపల్లి నుండి వెంకటేశ్వరావు మహబూబాద్ నుంచి గౌరవ అధ్యక్షులు ఎస్ మనోహర్ ఖమ్మం జిల్లా కన్వీనర్ బాణాల లక్ష్మణ్ నగర కన్వీనర్ పులిపాటి సంపత్ కుమార్ నగర గౌరవాధ్యక్షులు నాగార్జున బ్రహ్మం సహాయ కార్యదర్శి నల్లబెల్లి గౌతమ్ నగర కార్యదర్శి మాలోత్ రవి సుధాకర్ నరసింహారావు మద్రి శివ మహేష్ చౌదరి మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమలో మకుటం లేని మహారాజుగా సాహసమే ఊపిరిగా డేరింగ్ అండ్ డాష్ హీరోగా తెలుగు చిత్ర సీమలో రారాజుగా గొప్ప మానవతా మూర్తి మహా మనిషి అలాంటి మనిషి మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం. అలాగే చిత్ర పరిశ్రమకు తీరని లోటు అన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# పాపాలు బద్ధలవుతున్న వేళ ...!



తమ పాపాలు బయటపడకుండా..తమ అక్రమాలు బయటకు రాకుండా..( పభుత్వం చేసే పనులన్నీ వేధింపులు గానే చూపుతూ..బిఆర్ఎస్ చేస్తున్న యాగీ అంతాఇంతాకాదు. గత ఆరు నెలలుగా బిఆర్ఎస్ నేతలు చేస్తున్న యాగీ చూస్తుంటే..రాజకీయాలు ఎంతగా భ్రష్టు పట్టాయో అర్థం చేసుకోవచ్చు.తాము పదేళ్ల కాలంలో చేసినదే ఒప్పు..ఆరు నెలల్లో రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్నదంతా తప్పన్న రీతిలో వారి యవ్వారం సాగుతోంది. అధికారం పోవడంతో తట్టుకోలేక పోతున్నారు. రాజరికం పోవడంతో కాలు నేలపై మోపలేకపోతున్నారు. తాము చేసిందే పాలన..రేవంత్ రెడ్డి చేసేది పాపమన్న రీతిలో ఎన్నిరకాలుగా ఏడ్వాలో అన్ని రకాలుగా ఏడుస్తున్నారు. నిజానికి ఆరు నెలల కాలంలో అసలు పాలన ఇంకా మొదలే కాలేదు. వరుస ఎన్నికలతో సిఎం రేవంత్ రెడ్డి సరిగా కుర్చీలో కూడా కూర్చోలేదు. కానీ కెసిఆర్ ఉద్యమ సమయంలో దళిత ముఖ్య మంత్రి అంటూ మొదలు పెట్టిన మోసం చివరి వరకు సాగింది. పథకాల పేరుతో డబ్బుల పందేరం చేసి తెలంగాణను దివాళా తీసిన ఘనులు వీరు. ఆర్థికంగా దెబ్బతీసి, అప్పులపాలు చేసి.. అభివృద్ధి మంత్రం జపించారు. ఇవన్నీ ఇప్పుడు పదేళ్ల తరవాత ప్రజలకు తెలిసాయి. అధికార మార్పిడి జరిగివుండకుంటే ఈ పాపాలు బద్దలయ్యేవి కావు. ఇకపోతే తాజాగా మరో వివాదం రాజేయాలని బిఆర్ఎస్ చూస్తోంది. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాజకీయ పోకడలు ఉండరాదన్న నిర్ణయంతో చార్మినార్, కాకతీయ కళాతోరణంలను తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వ తీసుకున్న నిర్ణయంపై కెటిఆర్, బిఆర్ఎస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. నిజంగానే వారు చార్మినార్, కాకతీయ చరిత్రకు ఎక్కడయినా ద్రోహం చేసివుంటే ఈ పెడబొబ్బలు పెట్టాలి. కానీ అధికార ముద్ర మారిస్తే వీరికి ఎందుకీ మంట అన్నదే అర్థం కావడం లేదు. ఎందుకంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపుతున్నారు. అక్రమాలను వెలికి తీస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో చేసిన దుర్మార్గాలను ప్రపంచానికి చెబుతున్నారు. తప్పుడు పనులను సంస్కరిస్తున్నారు. వీటిపై కెటిఆర్ తదితరుల పెడబొబ్బలు మామూలుగా లేవు. నిజానికి సచివాలయంలో హెరిటేజ్ భవనాలను కూల్చి వేశారు. కొత్త సచివాలయ నిర్మాణం పేరుతో అందులో నిజాం కాలం నాటి పురాతన భవనాలను కూల్చేశారు. అమ్మవారి ఆలయాన్ని బయటకు నెట్టారు. ఆంధ్రా పాలకులు కూడా ఈ భవనాల జోలికి వెళ్లలేదు. నిజాం కాలంలో నిర్మించిన భవనాల జోలికి వెళ్లవద్దని ఉమ్మడి ఎపిలో హైకోర్టు కూడా చెప్పింది. దీంతో చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర రెడ్డిల హయాంలో కొత్త భవనాలను అందులోనే నిర్మించారు. కానీ కెసిఆర్ హయాంలో ప్రకృతి రామణీయకతతో ఉండే సచివాలయాన్ని ధ్వంసం చేసారు. ఆనవాళ్లు లేకుండా చేశారు. కొత్త భవనాల నిర్మాణం పేరుతో ధ్వంస రచనకు పాల్పడిందెవరు అన్న చర్చ చేయాలి. ఇక తెలంగాన గురించి చాలా మాట్లాడుతున్న వారు..తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన వారి ఆనవాళ్లు లేకుండా చేశారు. తామే అధికారంలో ఉండాలని ఉద్యమకారులను దూరం పెట్టారు. అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణ గీతాన్ని పక్కన పెట్టారు. గద్దర్ లాంటి ఉద్యమకారులను,ఉద్యమాన్ని ముందుండి నడిపిన ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారిని దూరం పెట్టారు. వీటన్నటికి ముందుగా తండ్రీ కొడుకులు,అల్లుళ్లు, కూతురు సమాధానం చెప్పాలి. తెలంగాణ కల్వకుంట్ల జాగీర్ కాదని గుర్తించాలి. తెలంగాణ పేరు చెప్పుకుని కాయలు అమ్ముకున్న కల్వకుంట్ల కుటుంబం అక్రమాలు, అవినీతిని తవ్వి తీయాల్సిందే. నిజంగానే హైదరాబాద్ అనగానే ప్రతి ఒక్కరికీ గుర్తొచ్చే చారిత్రక కళా రూపం చార్మినార్ అనడంలో సందేహం లేదు. అలాగే కాకతీయ కళారూపం చూడగానే కాతీయుల చరిత్ర గుర్తుకు వస్తుంది. ఇవన్నీ రాచరిక పోకడకలు చిహ్నాలని రేవంత్ సర్కార్ భావించి పక్కన పెట్టినంత మాత్రాన వాటి చరిత్ర మాసి పోదు. వాటికి ఉన్న చరిత్రను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా ధ్వంసం చేయలేదు. కానీ కల్వకుంట్ల కుటుంబ రాచరిక చరిత్రలో ఎన్నో గాయాలు ఉన్నాయి. ఎన్నో అవమానాలు ఉన్నాయి. ఎన్నో దోపిడీలు ఉన్నాయి. ఎన్నో దగుల్బాజీ పనులు ఉన్నాయి. చెప్పుకుంటూ పోతే కాళేశ్వరం అవినీతి...రైతులపై కాల్పులు..బలవంతంగా భూములు లాక్కోవడం.. బలవంతంగా భూములు అమ్ముకోవడం..పేపర్ లీకేజీలు..లిక్కర్ స్కామ్‌లు,ఫోన్ ట్యాపింగ్‌లు..అప్పులు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేకం ఉన్నాయి. కానీ ఉమ్మడి పాలనలో కూడా ఇంతటి విధ్వంసం జరగలేదు. తెలంగాణ పేరుతో గద్దెనెక్కాక ప్రాజెక్టుల పేరుతో బలవంతంగా భూములు లాక్కున్నారు. తమ పొలాలకు నీళ్లు మళ్లించుకునే కుట్రలో ఊళ్లకుఊళ్లు మింగారు. ప్రజలను, రైతులను రోడ్డున పడేశారు. గజ్వేల్‌కు వెళ్లి నిలబడి అడిగితే ఎవరైనా చెబుతారీ దురాగతాలు. మల్లన్నసాగర్, కొండ పోచమ్మ సాగర్ కోసం ఎంతమంది త్యాగం చేశారో చెబుతారు. ఇకపోతే ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారు. తెలంగాణ కోసం కలంపట్టి, గళం వినిపించిన జర్నలిస్టుల ఉసురు పోసుకున్నారు. జర్నలిస్టుల ఇళ్లకోసం వైఎస్ రాజశేఖర రెడ్డి కేటాయించిన భూమిని ఇవ్వకుండా నానబెట్టారు. సుప్రీం తీర్పును కూడా అమలు చేయకుండా తొక్కిపెట్టిన నిరంకుశ ప్రభుత్వం కల్వకుంట్లదని చెప్పడంలో ఎంతమాత్రం సదేహం, సంశయం అక్కర్లేదు. పథకాల పేరుతో అడ్డగోలు ఆదాయానికి తెరలేపారు. చార్మినార్ గురించి గగ్గోలు పెడుతూ అక్కడికి వెళ్లిన కెటిఆర్....పదేళ్లలో పాతబస్తీ దౌర్భాగ్యం గురించి ఎందుకు మాట్లాడడం లేదు. ఎందుకు పాతబస్తీని బాగుచేయలేక పోయారో చెప్పాలి. అక్కడి చుట్టుపక్కల ప్రాంతాలను ఎందుకు తీర్చిదిద్దలేదో చెప్పాలి. చార్మినార్, కాకతీయల గురించి గగ్గోలు పెట్టకుండా ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై నిజాయితీగా మాట్లాడాలి.

## నెట్‌ఫ్లిక్స్‌తో వొడాఫోన్ ఐడియా జట్టు



**న్యూఢిల్లీ,**

టెలికం సేవల సంస్థ వొడాఫోన్ ఐడియా.. వీడియో స్ట్రీమింగ్ సేవల సంస్థ నెట్‌ఫ్లిక్స్‌తో జట్టుకట్టింది. తన కస్టమర్లకు ఎంటర్‌టైన్‌మెంట్ సేవల పరిధిని మరింత విస్తరించడంలో భాగంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం రెండు సరికొత్త ప్రీ–పెయిడ్ ప్లాన్లను సైతం ఆవిష్కరించబోతున్నది. యూజర్లు తమకు నచ్చిన మొబైల్, టెలివిజన్ లేదా ట్యాబ్లెట్‌లో ఈ సరికొత్త స్ట్రీమింగ్ సదుపాయం పొందవచ్చునని తెలిపింది. ఇందుకోసం వొడాఫోన్ ఐడియా రెం డు ప్రీపెయిడ్ ప్లాన్లను ఆవిష్కరించింది. ఈ ప్లాన్లలో అన్‌లిమిటెడ్ కాల్స్, డాటా పొందవచ్చునని తెలిపింది. దీంట్లో 70 రోజుల కాల పరిమితి కలిగిన రూ.999 ప్లాన్‌లో రోజుకు 1.5 జీబీ డాటాతో పాటు 100 ఎస్ఎంఎస్/రోజుకు, అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ చేసుకోవచ్చును. అలాగే 84 రోజుల కాలపరిమితితో విడుదల చేసిన ప్లాన్‌లో రోజుకు 2.5 జీబీ డాటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, అన్‌లిమిటెడ్ వాయిస్, నెట్‌ఫ్లిక్స్ బేసిస్(టీవీ లేదా మొబైల్ ) పొందవచ్చును. ఈ ప్లాన్ చార్జీ రూ.1,399గా నిర్ణయించింది.

## ఫోన్‌పే రుణాలు

**న్యూఢిల్లీ,**

ఫోన్‌పే కస్టమర్లు ఇకపై వివిధ రకాల రుణాలనూ పొందవచ్చు. గృహ, ఆటో, విద్యా, బంగారం, మ్యూచువల్ ఫండ్ లోన్లను అందిస్తున్నట్టు గురువారం సంస్థ ప్రకటించింది. ఈ మేరకు బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, ఫిన్‌టెక్ కంపెనీలతో భాగస్వామ్యం ఏర్పర్చుకున్నట్టు ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం 15 సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని, మరికొద్ది రోజుల్లో మరో 10 సంస్థలూ కలుస్తాయని చెప్పింది.




# ఆరేండ్ల తర్వాత దిగుమతులకు గ్రీన్‌సిగ్నల్?

### నిల్వలున్నాయని ఇటీవల కేంద్రం అబద్ధాలు
### ఎన్నికల్లో లబ్ధికి ప్రజల జీవితాలతో చెలగాటం
### దిగుమతులు లేనిదే గడవని దుస్థితికి దేశం అమాంతం పడిపోయిన గోధుమల ఉత్పత్తి

**హైదరాబాద్,**

యావత్తు ప్రపంచ దేశాలకు ఆహారాన్ని ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకుపోతామని గప్పాలు కొట్టిన కేంద్రంలోని మోదీ సర్కారు గడిచిన పదేండ్లలో దేశాన్ని ఆకలి భారతంగా మార్చింది. తిండి కోసం విదేశాల వైపు దీనంగా చూసే దుస్థితికి తీసుకొచ్చింది. నిన్న మొన్నటివరకూ ఉల్లి, కందిపప్పు, వంట నూనె, టమాట, చక్కెర వంటి నిత్యావసరాల కోసం దిగుమతులను ఆశ్రయించిన భారత్.. ఇప్పుడు గోధుమల కోసమూ దిక్కులు చూసే దుస్థితికి దిగజారింది. ఆరేండ్ల తర్వాత గోధుమ దిగుమతులకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనుండటమే దీనికి నిదర్శనం.

**నిల్వలు అధఃపాతాళానికి**

గోధుమల ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారత్ ఇప్పుడు అదే గోధుమల కోసం విదేశాలపై ఆధారపడాల్సిన దురవస్థ దాపురించింది. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వెరసి హర్యానా, పంజాబ్, యూపీ, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో గోధుమల దిగుబడి భారీగా తగ్గినట్టు పారిశ్రామికవర్గాలు పేర్కొన్నాయి. ఈ ఏడాది 112 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర గోధుమ ఉత్పత్తి ఉంటుందని కేంద్రం అంచనా వేసినప్పటికీ, 6.25 శాతం మేర ఉత్పత్తి పడిపోనున్నట్టు తెలుస్తున్నది. ఇదే సమయంలో ఏప్రిల్‌నాటికి గోదాముల్లో నిల్వలు 7.5 మిలియన్ మెట్రిక్ టన్నులకు క్షీణించాయి. ఇది 16 ఏండ్లలోనే కనిష్ఠం. దీంతో రష్యా వంటి దేశాల నుంచి ఆరేండ్ల తర్వాత గోధుమలు దిగుమతి చేసుకోవాలని కేంద్రం యోచిస్తున్నది. ఈ క్రమంలో గోధుమల దిగుమతులపై ఉన్న 40 శాతం సుంకాన్ని ఎత్తివేయాలనుకొంటున్నది. ఈ మేరకు జూన్‌లో నిర్ణయం ఉండొచ్చని అంతర్జాతీయ పత్రిక 'రాయిటర్స్' ఓ కథనంలో వెల్లడించింది.

**నిల్వలు ఉన్నాయని ఏమార్చి..**

దేశీయంగా నిల్వలు తగ్గిపోతుండటంతో 2022లో గోధుమల ఎగుమతులపై కేంద్రం నిషేధం విధించింది. అయితే, కొరతను దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ చర్యలను మాత్రం చేపట్టలేదు. దీంతో గోధుమల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. ఫలితంగా భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) సేకరించే గోధుమల నిల్వలూ పడిపోయాయి. ఇదే విషయమై గత జనవరిలో వివిధ పత్రికల్లో వార్తలు వచ్చాయి. అయితే, ఎఫ్‌సీఐ వద్ద తగినన్ని నిల్వలు ఉన్నాయని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ చెప్పుకొచ్చారు. స్థానిక వ్యాపారులకు 6 మిలియన్ మెట్రిక్ టన్నుల గోధుమలను కేంద్రం సరఫరా చేసిందని, నిల్వలు లేకుంటే ఇదెలా సాధ్యమని ఉదహరించారు. విదేశాల నుంచి దిగుమతులు దిగుమతి చేసుకొనే అవసరమే లేదని పేర్కొన్నారు.

**ఎన్నికల్లో ప్రయోజనం కోసమే..**

నిజానికి జనవరి 1నాటికి గోదాముల్లో 16.47 మిలియన్ మెట్రిక్ టన్నుల గోధుమలు మాత్రమే ఉన్నాయి. ఈ స్థాయిలో నిల్వలు పడిపోతే దేశంలో ఆహార సంక్షోభం ఎదురయ్యే ప్రమాదం ఉన్నది. దీంతో అప్పుడే గోధుమల దిగుమతులు మొదలుపెట్టాలి. అయితే, విదేశాల నుంచి ఎక్కువ ఖర్చుపెట్టి గోధుమలను దిగుమతి చేసుకొంటే రైతుల నుంచి వ్యతిరేకత ఎదురవ్వొచ్చని, ఇది ఎన్నికలపై ప్రభావం చూపే ప్రమాదమున్నదని కేంద్రంలోని బీజేపీ సర్కారు భావించిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అందుకనే సరిపడా నిల్వలు ఉన్నట్టు, దిగుమతులు అవసరమే లేదని కేంద్రమంత్రులతో అబద్ధాలు వల్లెవేయించిందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కొరతను నివారించడానికి దిగుమతులకు తలుపులు బార్లా తెరువబోతున్నట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా కేంద్ర సర్కారుకు ముందుచూపు లేకపోవడంతోనే దేశంలో గోధుమల కొరత ఏర్పడిందని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

బిజినెస్..

# అటు రిలయన్స్.. ఇటు టాటా

### టైమ్స్ ప్రపంచ అత్యంత ప్రభావశీల సంస్థల్లో చోటు
### సీరమ్ ఇన్‌స్టిట్యూట్‌కూ స్థానం

**న్యూఢిల్లీ,**

టైమ్స్ ప్రతిష్ఠాత్మకంగా ప్రకటిస్తున్న ప్రపంచంలోనే 100 అత్యంత ప్రభావశీల సంస్థల జాబితాలో భారత్ నుంచి రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్, సీరమ్ ఇన్‌స్టిట్యూట్‌లు చోటు దక్కించుకున్నాయి. ఈ ఏడాదికిగాను విడుదలైన ఈ లిస్టులో రిలయన్స్, టాటాలు.. టైటాన్ కేటగిరీలో స్థానం పొందాయి. రిలయన్స్‌కు ఈ గౌరవం దక్కడం ఇది రెండోసారి. 2021 జాబితాలోనూ ఉన్నది. కాగా, ఈ సందర్భంగా రిలయన్స్‌ను 'ఇండియా'స్ జాగర్‌నట్'గా టైమ్ అభివర్ణించడం గమనార్హం. అప్రతిహతంగా రిలయన్స్ అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నదని టైమ్స్ ప్రశంసించింది. కరోనా వ్యాక్సిన్‌ను తయారు చేసిన సీరమ్ ఇన్‌స్టిట్యూట్‌కు పయనీర్ కేటగిరీలో చోటు లభించింది. ఈ లిస్టులో 100 కంపెనీలను మొత్తం 5 కేటగిరీల్లో విభజించగా.. లీడర్స్, డిస్రప్టర్స్, ఇన్నోవేటర్స్ విభాగాలూ ఉన్నాయి. ఇక 58 ఏండ్ల క్రితం టెక్స్‌టైల్, పాలిస్టర్ కంపెనీగా మొదలైన రిలయన్స్.. నేడు 200 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగిన కంపెనీగా నిలిచిందని టైమ్ పేర్కొన్నది. ఎనర్జీ, రిటైల్, టెలికం, ఇతరత్రా రంగాల్లో విస్తరించిందని తెలిపింది. అలాగే టాటా గ్రూప్ 1868లో మొదలవగా.. ఉప్పు నుంచి ఉక్కు వరకు అన్నీ ఉత్పత్తి చేస్తున్నది విదితమే. టాటా సంస్థలన్నిటి మార్కెట్ విలువ 365 బిలియన్ డాలర్లుగా ఉండగా.. ఇది పొరుగు దేశం పాకిస్తాన్ జీడీపీ కన్నా ఎక్కువ కావడం గమనార్హం. ఇదిలావుంటే ఇది టైమ్స్ నాల్గో జాబితా. ప్రభావం, కొత్తదనం, లక్ష్యం, విజయాల ప్రాతిపదికన ఆయా సంస్థలకు లిస్టులో చోటు దక్కింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# సూపర్-8లో భారత్‌తో తలపడే జట్లు ఏవి??



**అక్షిత ప్రతినిధి :**

మరో నాలుగు రోజుల్లో మహా సమరం ప్రారంభం కానుంది. జూన్ 2న నుంచి మొదలయ్యే టీ20 వరల్డ్ కప్‌కు అమెరికా-వెస్టిండీస్ ఉమ్మడిగా ఆతిథ్యం ఇస్తున్నాయి. వన్డే వరల్డ్ కప్‌ను తృటిలో చేజార్చుకున్న భారత్ పొట్టి ప్రపంచకప్‌లో హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ సారి కప్‌ను ముద్దాడాలని పక్కా ప్రణాళికలతో రోహిత్ సేన యూఎస్‌ఏలో అడుగుపెట్టింది. దాదాపు నెల రోజుల పాటు సాగే ఈ టోర్నీలో 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే ఈ సారి మునుపెన్నడూ లేని విధంగా ఈసారి పొట్టి కప్ వేటలో ఇరవై జట్లు బరిలోకి దిగుతున్నాయి. ఈ జట్లను అయిదు దేశాల చొప్పున నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ దశలో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. ఈ ఎనిమిది జట్లను మళ్లీ రెండు గ్రూప్‌లుగా ఏర్పాటు చేస్తారు. వీటిలో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు చేరుతాయి. గ్రూప్-ఏలో భారత్‌తో పాటు పాకిస్థాన్, అమెరికా, కెనడా, ఐర్లాండ్ దేశాలు ఉన్నాయి. పాకిస్థాన్ మినహా మిగిలిన మూడు జట్లు పసికూనలే. దీంతో భారత్ సూపర్-8కు అర్హత సాధించడం ఖాయమే. అయితే సూపర్-8లో భారత్ తలపడే ప్రత్యర్థి జట్లు ఏంటని అందరిని వెంటాడుతున్న ప్రశ్న. గ్రూప్ బీ, సీ, డీ ల్లో టాప్-2లో నిలిచిన జట్ల ఫలితాలపై సూపర్-8లో భారత్ ప్రత్యర్థి ఎవరని తేలనుంది. గ్రూప్-ఏలో దాదాపు టీమిండియానే టాపర్‌గా నిలుస్తుంది. దీంతో గ్రూప్-సీలో నిలిచిన టాపర్ (న్యూజిలాండ్/వెస్టిండీస్)తో, అలాగే గ్రూప్-బీ, గ్రూప్-డీలో రెండో ర్యాంక్‌లో ఉన్న జట్లతో (ఇంగ్లండ్/ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా/శ్రీలంక) తదుపరి దశలో రోహిత్ సేన మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. గ్రూప్-బీలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ప్రధాన జట్లు ఉన్నాయి. దీనిలో రెండో ర్యాంక్ ఆస్ట్రేలియా సాధిస్తుందని నిపుణుల అంచనా. అలాగే గ్రూప్-సీలో న్యూజిలాండ్ టాపర్ అవుతుందని, గ్రూప్-డీలో శ్రీలంక రెండో ర్యాంక్‌లో నిలుస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ లెక్కల ప్రకారం సూపర్-8కు అర్హత సాధించిన జట్లను రెండు గ్రూప్‌లు విభజిస్తే.. గ్రూప్-1లో భారత్‌తో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక పోటీ పడనున్నాయి. ఈ నాలుగు జట్లలో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. అలాగే సూపర్-8లో గ్రూప్-2కు ఇంగ్లండ్, వెస్టిండీస్, పాకిస్థాన్, సౌతాఫ్రికా అర్హత సాధిస్తే.. వీటిలో టాప్-2లో నిలిచిన జట్లు సెమీస్‌కు వెళ్తాయి.

# టీ20 ప్రపంచకప్ 2024 టోర్నీకి రంగం సిద్ధం

## తొలి మ్యాచ్‌కు భారీ అడ్డంకి!



**అక్షిత ప్రతినిధి :**

టీ20 ప్రపంచకప్ 2024 టోర్నీకి రంగం సిద్ధమైంది. అగ్రరాజ్యం అమెరికా వేదికగా మరో 48 గంటల్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. మే 2(ఆదివారం)న జరిగే ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో ఆతిథ్య అమెరికా, కెనడా తలపడుతున్నాయి. డల్లాస్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్.. భారత కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మెగా మ్యాచ్‌కు టెక్సాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే ఈ మైదానం వేదికగా జరగాల్సిన నాలుగు వామప్ మ్యాచ్‌ల్లో మూడు వర్షార్పణం అయ్యాయి. ఈ మైదానంలో నేపాల్‌తో జరిగిన తొలి వామప్ మ్యాచ్‌లో కెనడా 63 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆ తర్వాత జరగాల్సిన బంగ్లాదేశ్ వర్సెస్ అమెరికా, అమెరికా వర్సెస్ నేపాల్, నెదర్లాండ్స్ వర్సెస్ కెనడా వామప్ మ్యాచ్‌లు బంతి పడకుండానే రద్దయ్యాయి. ఈ క్రమంలోనే జూన్ 2న జరిగే టీ20 ప్రపంచకప్ 2024 తొలి మ్యాచ్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం టెక్సాస్‌లో ప్రతీ రోజు వర్షం కురుస్తోంది. తొలి మ్యాచ్ జరిగే జూన్2న కూడా వర్షం పడే అవకాశాలు ఉన్నాయని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. వివరాల ప్రకారం జూన్ 2న టెక్సాస్‌లో21 నుంచి 24 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఆ రోజు ఆకాశమంతా మబ్బులు కమ్ముకోనున్నాయి. స్వల్ప స్థాయిలో వర్షం పడినా మ్యాచ్ రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ప్రతీ రోజు వర్షం పడుతుండటంతో మైదానం చిత్తడిగా మారింది. ఆ రోజు స్వల్ప స్థాయిలో వర్షం పడినా.. ఆటకు మైదానాన్ని సిద్ధం చేయలేని పరిస్థితి ఉంటుంది.

# దక్షిణాఫ్రికాతో జరిగే సిరీస్‌కు భారత మహిళల జట్టులను ప్రకటించిన బీసీసీఐ

**అక్షిత ప్రతినిధి :**

దక్షిణాఫ్రికాతో జరిగే మల్టీ ఫార్మాట్ సిరీస్ కు భారత మహిళల జట్టును భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) తాజాగా ప్రకటించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు నాయకత్వం వహిస్తుండగా.. డిప్యూటీగా స్మృతి మంధాన వ్యవహరిస్తుంది. బ్యాటర్ జెమిమా రోడ్రిగ్స్, స్పీడ్‌స్టర్ పూజా వస్త్రాకర్ మూడు స్క్వాడ్ లలో భాగంగా ఉన్నారు. అయితే వారు ఆడటం అనేది ఫిట్‌నెస్ పై ఆధారపడి ఉంటుంది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ తో సిరీస్ ప్రారంభమవుతుంది. దాని తర్వాత ఒక టెస్ట్, ఆపై మూడు మ్యాచ్ ల %ు%20 సిరీస్ తో ముగుస్తుంది. వన్డే సిరీస్‌కు ముందు, జూన్ 13న బెంగళూరులో బోర్డ్ ప్రెసిడెంట్స్ %శ×% జట్టుతో విజిటింగ్ జట్టు వార్మప్ గేమ్ ఆడుతుంది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కూడా బెంగళూరులో జరుగుతుంది. మిగిలిన సిరీస్ చెన్నైలో జరగనుంది. వార్మప్ గేమ్ తర్వాత మూడు వన్డేలు వరుసగా జూన్ 16, 19, 23 తేదీల్లో జరుగుతాయి. జూన్ 28 నుంచి జూలై 1 వరకు ఏకైక టెస్టు.. చివరగా మూడు టీ20లు వరుసగా జూలై 5, 7, 9 తేదీల్లో జరుగుతాయి. ఈ ఒక్క టెస్టు గత ఏడు నెలల్లో భారత్‌కి మూడో టెస్టు మ్యాచ్ గా చెప్పవచ్చు. గత డిసెంబర్‌లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియాతో భారత్ ఒక్కో టెస్టు ఆడింది. ఇరు జట్ల పై చక్కటి ఆటతీరుతో భారత్ విజేతగా నిలిచింది. ఈ పర్యటనలోని మూడు వన్డేలు 2022-2025 %×జజ% మహిళల ఛాంపియన్ షిప్‌లో భాగంగా ఉన్నాయి. ఆతిథ్య భారత్‌తో పాటు ఛాంపియన్‌షిప్‌లోని మొదటి ఐదు జట్లు ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025కి నేరుగా అర్హత సాధిస్తాయి.

# వరల్డ్ కప్ కోసం ఫ్లైట్ ఎక్కేసిన కోహ్లీ..



**అక్షిత ప్రతినిధి :**

అమెరికాలో జరగనున్న టీ20 ప్రపంచకప్ కోసం భారత క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లీ గురువారం సాయంత్రం అమెరికాకు బయలుదేరాడు. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విమానాశ్రయంలో కోహ్లీ కనిపించాడు. అక్కడ అతను ఒక యువ అభిమానికి ఆటోగ్రాఫ్ చేశాడు. తమ పిల్లలు వామిక, అకాయ్ ల గోప్యతను గౌరవించిన ఫోటోగ్రాఫర్స్ కు కోహ్లీ, అతని భార్య అనుష్క శర్మ పంపిన బహుమతిలకు గాను మీడియా సిబ్బంది నుండి కృతజ్ఞతలు అందుకున్నాడు విరాట్.ఎయిర్‌పోర్ట్ లో లేత గోధుమరంగు చొక్కా, టోపీ ధరించిన కోహ్లీతో కొంతమంది అభిమానులు ఫోటోలు అభ్యర్థించారు. జూన్ 25న న్యూయార్క్‌కు బయలుదేరిన తొలి భారత ఆటగాళ్లతో కోహ్లీ ప్రయాణించలేదు. రోహిత్ శర్మ, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలు తొలి బృందంలో ఉన్నారు. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా నిర్వహించే %ు%20 ప్రపంచ కప్ జూన్ 1 నుండి జూన్ 29 వరకు జరుగుతుంది. పేపర్ వర్క్ సమస్యలు, కొన్ని పర్సనల్ కారణాల వల్ల కోహ్లీ ప్రయాణాన్ని ఆలస్యం అయిందని సమాచారం.ఇండియన్ ప్రీమియర్ లీగ్ తర్వాత కోహ్లీ కూడా తన కుటుంబంతో గడిపాడు. అతను ఇటీవల శర్మ, భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్, అతని భార్య సాగరిక ఘట్గే, బ్రాడ్‌కాస్టర్ గౌరవ్ కపూర్‌తో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్నాడు. కోహ్లీ ఐపీఎల్ 2024 లో 15 మ్యాచ్‌ల్లో 714 పరుగులతో ఆరెంజ్ క్యాప్‌ను గెలుచుకున్నా సంగంతి తెలిసిందే. ఇక జరగబోయే టీ20 ప్రపంచకప్‌లో తన ఫామ్‌ను కొనసాగించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ప్రస్తుతం న్యూయార్క్‌లో శిక్షణలో ఉన్న భారత జట్టు జూన్ 1న బంగ్లాదేశ్‌తో వార్మప్ మ్యాచ్ ఆడనుంది.

# టీ20ల్లో 4000 పరుగుల మైలురాయి అందుకున్న బాబర్ ఆజామ్

**అక్షిత ప్రతినిధి :**

పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 4000 పరుగుల మైలురాయి అందుకున్న తొలి పాకిస్థాన్ బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్‌తో నాలుగు టీ20ల సిరీస్‌లో భాగంగా గురువారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో బాబర్ ఆజామ్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో బాబర్ ఆజామ్ 22 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో 36 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచేందుకు బాబర్ ఆజామ్ 15 పరుగుల దూరంలో ఉన్నాడు. ఈ జాబితాలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 4037 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను 117 మ్యాచ్‌ల్లో 109 ఇన్నింగ్స్‌లు ఆడి ఒక సెంచరీ, 37 హాఫ్ సెంచరీలతో ఈ ఫీట్ సాధించాడు. బాబర్ ఆజామ్ 119 మ్యాచ్‌లు, 112 ఇన్నింగ్స్‌ల్లో 4023 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇందులో మూడు శతకాలతో పాటు 36 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఆ తర్వాత రోహిత్ శర్మ(3974), పాల్ స్టిర్లింగ్(3589), మార్టిన్ గప్టిల్(3531) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.అంతర్జాతీయ టీ20ల్లో 2500 పరుగులు చేసిన తొలి కెప్టెన్‌గా బాబర్ ఆజామ్ రికార్డు అందుకున్నాడు. ఇప్పటి వరకు బాబర్ ఆజామ్ 81 మ్యాచ్‌లకు సారథిగా వ్యవహరించి 2520 పరుగులు చేశాడు. అతని తర్వాత ఆస్ట్రేలియా కెప్టెన్ ఆరోన్ ఫించ్ 76 మ్యాచ్‌ల్లో 2236 పరుగులతో ఉన్నాడు. ఈ ఇద్దరి తర్వాత కేన్ విలియమ్సన్(2125), రోహిత్ శర్మ(1648), విరాట్ కోహ్లీ(1570) ఈ జాబితాలో కొనసాగుతున్నారు. అంతర్జాతీయ టీ20ల్లో ఇంగ్లండ్‌పై అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గానూ బాబర్ ఆజామ్ రికార్డు నమోదు చేశాడు. ఇప్పటి వరకు అతను ఇంగ్లండ్‌పై 140 స్ట్రైక్‌రేట్‌తో 641 పరుగులు చేశాడు. ఈ క్రమంలో అతను విరాట్ కోహ్లీ(639), ఆరోన్ ఫించ్(619)లను అధిగమించాడు.బాబర్ ఆజామ్ పలు రికార్డులు నమోదు చేసినా.. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.5 ఓవర్లలో 157 పరుగులకు ఆలౌటైంది. బాబర్ ఆజామ్(22 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 36), ఉస్మాన్ ఖాన్(21 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఇంగ్లండ్ బౌలర్లలో మార్క్ వుడ్(2/35), ఆదిల్ రషీద్(2/27), లివింగ్ స్టోన్(2/17) రెండేసి వికెట్లతో సత్తా చాటారు. అనంతరం ఇంగ్లండ్ 15.3 ఓవర్లలో 3 వికెట్లకు 158 పరుగులు చేసి 27 బంతులు మిగిలి ఉండగానే గెలుపొందింది. ఫిల్ సాల్ట్(24 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45), జోస్ బట్లర్(21 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 39) రాణించారు. పాక్ బౌలర్లలో హారీస్ రౌఫ్ ఒక్కడే మూడు వికెట్లు తీసాడు. ఈ ఓటమితో నాలుగు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను పాకిస్థాన్ 0-2తో కోల్పోయింది.



# మా జట్టు ప్రదర్శన బాగానే ఉంది

## ఇంగ్లండ్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు

## పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్

**అక్షిత ప్రతినిధి :**

మిడిలార్డర్ వైఫల్యం కారణంగానే ఇంగ్లండ్‌తో నాలుగో టీ20లో ఓటమిపాలయ్యామని పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ తెలిపాడు. తాను ఔటయ్యేవరకు గేమ్ తమ చేతిలోనే ఉందని, మిడిలార్డ్ బ్యాటర్లు జట్టును ఆదుకోలేకపోయారని చెప్పాడు. టీ20 ప్రపంచకప్‌ముందు సన్నాహకంగా ఇంగ్లండ్ వేదికగా జరిగిన నాలుగు టీ20ల సిరీస్‌ను పాకిస్థాన్ 0-2తో కోల్పోయింది. ఈ సిరీస్‌లో భాగంగా గురువారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన పాకిస్థాన్ 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.5 ఓవర్లలో 157 పరుగులకు ఆలౌటైంది. బాబర్ ఆజామ్(22 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 36), ఉస్మాన్ ఖాన్(21 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఇంగ్లండ్ బౌలర్లలో మార్క్ వుడ్(2/35), ఆదిల్ రషీద్(2/27), లివింగ్ స్టోన్(2/17) రెండేసి వికెట్లతో సత్తా చాటారు. అనంతరం ఇంగ్లండ్ 15.3 ఓవర్లలో 3 వికెట్లకు 158 పరుగులు చేసి 27 బంతులు మిగిలి ఉండగానే గెలుపొందింది. ఫిల్ సాల్ట్(24 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45), జోస్ బట్లర్(21 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 39) రాణించారు. పాక్ బౌలర్లలో హారీస్ రౌఫ్ ఒక్కడే మూడు వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన బాబర్ ఆజామ్.. ఈ తప్పిదాలను సరిదిద్దుకొని టీ20 ప్రపంచకప్ 2024లో సత్తా చాటే ప్రయత్నం చేస్తామని చెప్పాడు. 'ఆరు ఓవర్ల వరకు మేం అద్భుతంగా బ్యాటింగ్ చేశాం. కానీ నేను ఔటైన తర్వాత పరిస్థితులన్నీ మారిపోయాయి. మిడిలార్డర్ జట్టును ఆదుకోవాల్సింది. కానీ ఇంగ్లండ్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. మాకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా చెలరేగారు. టీ20 ప్రపంచకప్ ముందు మేం చేసిన తప్పిదాలను సరిదిద్దుకుంటాం. జట్టులో కొందరికి గాయాలైనా ఈ సిరీస్ ద్వారా మాకు అనేక సానుకూలంశాలు లభించాయి. మా జట్టు ప్రదర్శన బాగానే ఉంది. కానీ విజయం కావాలంటే 100 శాతం పోరాడాలి.'అని బాబర్ ఆజామ్ చెప్పుకొచ్చాడు. ఈ నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు వర్షంతో రద్దవ్వగా.. మరో రెండు మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ గెలుపొందింది. జూన్ 2న ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ తమ తొలి మ్యాచ్‌ను జూన్ 6న ఆతిథ్య అమెరికాతో ఆడనుంది. జూన్ 9న న్యూయార్క్ వేదికగా జరిగే హైఓల్టేజ్ మ్యాచ్‌లో భారత్‌తో పాకిస్థాన్ అమీతుమీ తేల్చుకోనుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# రణ్‌వీర్‌తో ప్రశాంత్‌వర్మ రాక్షసకు బ్రేక్

## అధికారిక ప్రకటన చేసిన చిత్ర బృందం

కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన ..ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కనున్న 'రాక్షస' ఆగిపోయింది. మైత్రీ మూవీస్ మేకర్స్‌పై రానున్న ఈ చిత్రంపై తాజాగా టీమ్ అధికారిక నోట్ విడుదల చేసింది. ప్రస్తుతానికి వాయిదా పడిందని.. భవిష్యత్తులో వీళ్లిద్దరూ కలిసి పనిచేయనున్నట్లు తెలిపింది.దీని గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'రణ్‌వీర్ లాంటి ఎనర్జిటిక్ హీరో దొరకడం చాలా కష్టం. ఎంతో టాలెంటెడ్. భవిష్యత్తులో ఆయనతో కలిసి వర్క్ చేస్తాను' అన్నారు. రణ్‌వీర్ స్పందిస్తూ.. 'ప్రశాంత్ ఆలోచనలు మరోస్థాయిలో ఉంటాయి. మేమిద్దరం కలిసి ప్రాజెక్ట్ చేయాలని చర్చించాం. ఫ్యూచర్‌లో తప్పకుండా చేస్తాం' అన్నారు. మైథలాజికల్ టచ్ ఉన్న పీరియాడికల్ డ్రామాగా రూ. 200కోట్లతో పాన్ ఇండియా స్థాయిలో దీన్ని తెరకెక్కించాలని మేకర్స్ భావించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం ఎందుకు వాయిదా పడిందనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. క్రియేటివ్ డిఫరెన్సెస్ వల్ల ఆగిపోయిందనే రూమర్స్‌ను టీమ్ ఇటీవలే ఖండించడం గమనార్హం.ఇక ప్రస్తుతం ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'తో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది ఘన విజయం సాధించిన 'హను-మాన్' కు సీక్వెల్‌గా ఇది రానుంది. 'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉండనుంది. దీని కంటే ముందు 'అధీర', 'మహాకాళి' అని రెండు ప్రాజెక్టలతో పలకరించనున్నారు.






# ఆసక్తికరంగా హరోంహర మూవీ ట్రైలర్

'యుద్ధం ఎవరితోనైనా సేయొచ్చు.. ఆయుధాలు సేసేవాడితో కాదు'

అంటున్నారు సుధీర్‌బాబు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'హరోం హర'. జ్ఞానసాగర్ ద్వారక దర్శకుడు. సుమంత్ జి.నాయుడు నిర్మాత. మాళవిక శర్మ కథానాయిక. సునీల్ ముఖ్య పాత్ర పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా గురువారం చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. సుధీర్‌బాబు తుపాకీ తయారు చేయడంతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం అలరించేలా ఉంది. 1989లో చిత్తూరు నేపథ్యంలో సాగే కథ, కథనాలతో ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

# మూడు నెలలుగా చెప్పులు లేకుండా తిరుగుతున్నా

## నటుడు విజయ్ ఆంటోనీ వ్యాఖ్యలు

బిచ్చగాడు' సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు తమిళ నటుడు విజయ్ ఆంటోనీ. సంగీత దర్శకుడిగా ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి అనంతరం నటుడిగా మారారు. ఇక ఈ నటుడు ప్రస్తుతం 'తుఫాను' అంటూ ప్రేక్షకుల రానున్నాడు. విజయ్ మిల్టన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శరత్‌కుమార్, సత్యరాజ్, మేఘా ఆకాష్, ధనంజయ, శరణ్య పొన్వన్నన్, మురళీ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను వదిలింది. అయితే ఈ టీజర్ ఈవెంట్‌లో విజయ్ ఆంటోని చెప్పులు లేకుండా రావడం అందరిని షాక్‌కు గురిచేసింది. ఇక ఇదే విషయంపై విజయ్ అంటోనిని మీడియా అడుగగా విజయ్ స్పందిస్తూ.. నేను గత మూడు నెలల నుంచి చెప్పులు లేకుండా నడుస్తున్నాను. ఇలానే షూటింగ్ వెళుతున్నాను. అయితే ఇలా చూసిన చాలామంది నన్ను ఏదైనా దీక్ష చేస్తున్నారా అని అడుగుతున్నారు. అలాంటిదేం లేదు. ఒకరోజు చెప్పులు లేకుండా నడిచాను. చాలా ప్రశాంతగా అనిపించింది. నాకు నచ్చింది కూడా. చెప్పులు లేకుంగా నడవడం ఆరోగ్యానికి కూడా మంచింది. అందుకు లైఫ్‌లాంగ్ చెప్పులు వేసుకోకూడదని నిర్ణయించుకున్నా అంటూ విజయ్ తెలిపాడు.






# నేను మోడీ పాత్రలో నటించడమా ఛాన్స్ లేదన్న నటుడు సత్యరాజ్

తమిళ సీనియర్ నటుడు బాహుబలి ఫేమ్ కట్టప్ప సత్యరాజ్ పొలిటికల్ బయోపిక్ చేయనున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారత ప్రధాని నరేంద్ర మోదీ జీవితంపై ఓ బయోపిక్ రాబోతుండగా.. ఈ బయోపిక్‌లో సత్యరాజ్ మోదీ పాత్ర పోషించనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై సత్యరాజ్ ఇటీవలే స్పష్టత ఇచ్చాడు. నరేంద్ర మోదీ బయోపిక్‌లో నేను నటించనున్నట్లు వస్తున్న వార్తలు అబద్ధమని తెలిపాడు. నా ఐడియాలజీ.. మోడీ ఐడియాలజీ వేరని.. ద్రావిడ ఉద్యమ పితామహుడు పెరియార్‌ను ఆరాధించే నేను మోదీ బయోపిక్‌లో నటిస్తారని ఎలా అనుకున్నారు అంటూ సత్యరాజ్ చెప్పుకోచ్చాడు. దీంతో ఈ వివాదం ముగిసిపోయింది. అయితే తాజాగా ఓ మూవీ ఈవెంట్‌లో పాల్గొన్న సత్యరాజ్ నరేంద్ర మోడీ పాత్రలో నటించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపాడు. తమిళ నటుడు విజయ్ ఆంటోని హీరోగా నటిస్తున్న చిత్రం మలై పిడిక్కత మనితాన్ . ఈ సినిమా టీజర్ ఈవెంట్‌లో పాల్గొన్న సత్యరాజ్ మోడీ బయోపిక్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. సత్యరాజ్ మాట్లాడుతూ.. మోదీ పాత్రలో నటించడానికి నన్ను ఎవరూ సంప్రదించలేదు. నిజంను నిజాయితీగా చూపించే నా మిత్రుడు దివంగత దర్శకుడు మణివణ్ణన్ మోడీ బయోపిక్‌కు దర్శకత్వం వహించినట్లయితే నేను ఈ సినిమాలో నటించి ఉండవచ్చు.

# పోలీసులకు ధమ్కీ ఇచ్చిన నివేదిత

దాస్ క దమ్కీ హీరోయిన్ నివేదా పేతురాజ్‌కు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసులతో ఆమె గొడవపడుతున్నట్లు ఉన్న ఆ వీడియో చూసినవారంతా తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ అందులో ఏముందంటే.. కారులో ప్రయాణిస్తోన్న నివేదను పోలీసులు ఆపి డిక్కీ ఓపెన్ చేయాలని కోరారు. దీనికి ఆమె అంగీకరించకపోగా కోపంగా మాట్లాడారు. 'రోడ్డు వరకు వెళ్తున్నాను. నా దగ్గర పేపర్స్ అన్నీ కరెక్ట్‌గానే ఉన్నాయి. కావాలంటే చెక్ చేసుకోండి. డిక్కీలో ఏం లేవు. అర్థం చేసుకోండి.



## రాజన్నకు...వీరన్నకు హృదయపూర్వక

# జన్మదిన శుభాకాంక్షలు..













Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శనివారం, 1 జూన్ 2024 పేజీలు : 8

## ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి



వార్త 8లో

# సరిపడా విత్తన నిల్వలు



- రైతులు ఆందోళన చెందొద్దు
- గత ఏడాది కంటే ప్రస్తుతం ఎక్కువ విత్తన నిల్వలు
- నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు
- నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లాలో ఈ వానాకాలం పంటకు సంబంధించి విత్తన నిలువలు సరిపడా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందొద్దని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యలయం లోని సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలలో సరిపడా విత్తనాలు అందుబా టులో ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.జిల్లాలో లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే ప్యాకేజీ లో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయాలని, ఒకవేళ లూజ్ విత్తనాలు అమ్ముతున్నట్లు దృష్టికి వస్తే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఇందుకోసం హెల్ప్ లైన్ నెంబర్‌ని ఏర్పాటు చేశామని ఎక్కడైనా నకిలీ...మిగతా 2లో



## జనగణన తర్వాతే స్థానికం ' ఎన్నికలు చేపట్టాలి

వార్త 8లో



## ఆర్కిడ్ స్కూల్‌లో ఖగోళంపై వైజ్ఞానిక ప్రదర్శన..

వార్త 8లో

## నకిలీ విత్తనాలు అమ్మితే చట్టరీత్యా చర్యలు

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ విత్తనాలు అమ్మే షాపులను తనిఖీ చేశారు. పట్టణంలోని విత్తనాలు ఎరువులు అమ్మే దుకాణదారులు నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు రైతులకు అమ్మ రాదని ఒకవేళ అలా అమ్మితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని రైతులు కొనుగోలు చేసిన ప్రతి విత్తనాలకు ఎరువులకు



రసీదు ఇవ్వాలని వ్యవసాయ అధికారి హరికృష్ణ, తెలిపారు. విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ బృందంలో ఎమ్మార్వో గజానన్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్ సీఐ రవికుమార్, వ్యవసాయ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది పోలీస్ శాఖ వారు పాల్గొన్నారు.



వార్త 2లో

## మున్సిపాలిటీలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ అధ్యక్షురాలుగా కళ్యాణి

## రావులపెంటలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామి 14వ కళ్యాణమహోత్సవం



వార్త 2లో



## ఆదివాసి నాయకపోడ్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

వార్త 3లో

# రావులపెంటలో శ్రీలక్ష్మి తిరుపతమ్మగోపయ్యస్వామి 14వకళ్యాణమహోత్సవం







## జూన్ 5 నుండి 7 వరకు కోలాట పోటీలు

**వేములపల్లి అక్షిత న్యూస్:**

వేములపల్లి మండలం రావుల పెంట గ్రామంలోని శ్రీలక్ష్మి తిరుపతమ్మగోపయ్యస్వామి 14వ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొనినిర్వహించ నున్న జాతరసందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యం లో రావులపెంట గ్రామంలో కోలాట పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు జిన్నే నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అవిరేండ్ల వేణు శుక్రవారం తెలిపారు. జూన్ 5వ తేదీ నుండి ఏడో తారీఖు వరకు తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి 14వ కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 5 న సుప్రభాత సేవ, ఆరవ తేదీన గణపతి పూజ గణపతి హోమం ఏడవ తేదీన బోనాలుసమర్పించి కళ్యాణం నిర్వహించనున్న ట్లు తెలిపారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కోలాట పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు 500 రూపాయల రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. కోలాట పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 25 వేల నూటపదహార్లు, రెండవ బహుమతిగా 20వేల 116 లు, మూడో బహుమతిగా 15వేల 116 ,నాలుగవ బహుమతిగా 10వేల 116, ఐదవ బహుమతిగ ఏడువేల నూట పదహారు, ఆరో బహుమతిగ ఐదు వేల నూట పద ఆరు రూపాయలు బహుమతిగా ఇవ్వనట్లు తెలిపారు. ఇతర సమాచారం కోసం :9948423001, 9912461744, 7981517452, 7075884483 నెంబర్ లను సంప్రదించగలరని కోరారు.

# సరిపడా విత్తన నిల్వలు



(మొదటి పేజీ తరువాయి)

విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే హెల్ప్ లైన్ నెంబర్. 7288800023 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి, నకిలీ విత్తనాలు అమ్మే వాళ్లపై ఉక్కు పాదం మోపడానికి క్షేత్రస్థాయిలో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో కూడిన టీం లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆథరైజ్డ్ డీలర్ల వద్ద కాకుండా బయట విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని కోరారు. ఒకవేళ ఏ డీలర్ అయినా రైతులను తప్పుదోవ పట్టించిన, లూజు విత్తనాలు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే తమ టీమ్స్ ద్వారా మిర్యాలగూడ, శాలిగౌరారం మండలాల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి విత్తనాలను సీజ్ చేశామని తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ విత్తన నిల్వలు ఉన్నాయన్నారు.. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాలలో 941 అవుట్లెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, విత్తనాలు అవసరమైన రైతులు ఈ ఔట్లెట్ల ద్వారా మాత్రమే కొనాలని తెలిపారు .ప్రభుత్వ ఆధ్వర్యంలో జీలుగా విత్తనాలను 30 కిలోలు1116/- రూపాయలకు, పిల్లి పెసర 40 కిలోలు 1084 /- రూపాయలు,పత్తి విత్తనాలు 475 గ్రాములు 864/- రూపాయల చొప్పున అమ్ముతున్నట్లు ఆమె తెలిపారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్రరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, సమాచార శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భవిష్యత్ అవసరాలకు అన్ని సదుపాయాలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం చేపట్టాలి- జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్య విద్యా సంచాలకులు డా. ఎన్ వాణి తో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాలకు ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి రఘునాథపాలెం గ్రామాల్లో సుమారు 43 ఎకరాల స్థలం గుర్తించామన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. నిర్మాణ ప్లాన్ లో కళాశాల భవనాలు విద్యార్థుల హాస్టల్ భవనాలు అధ్యాపకుల క్వార్టర్స్ నిర్మాణం హైవే కు కళాశాల ప్రధాన భవనం పేసింగ్ వుండి విజుబుల్ గా ఉండేట్లు ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. స్థలం సమస్య లేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు వైద్య విద్య సంచాలకులు డా. విమల థామస్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎల్ కిరణ్ కుమార్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్ ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్ ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ సిహెచ్ స్వామి అధికారులు తదితరులు ఉన్నారు.



# మున్సిపాలిటీలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ అధ్యక్షురాలుగా కళ్యాణి ..మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : రాష్ట్ర మున్సిపల్ పరిపాలన కమీషనర్ అండ్ డైరెక్టర్ డి . దివ్య ఆదేశాలమేరకు మున్సిపల్ కార్యాలయంలో మహిళల వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేశామని స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శుక్రవారం కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 29న ఈ మేరకు సిఎండీఏ జారి చేసిన ఉత్తర్వు ప్రకారం కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ మహిళా ఉద్యోగి రెవెన్యూ ఆఫీసర్ టీ.కళ్యాణి అధ్యక్షతన సామాజిక కార్యకలాపాల్లో అనుభవమున్న ఇద్దరు వార్డు ఆఫీసర్లు వై.రాధా, పి.సరిత మహిళలను, మహిళల కోసం పని చేసే ప్రభుత్వేతర స్వచ్ఛంధ సంస్థల నుండి పులి పద్మావతిని కమిటీలో నియమించామని పేర్కొన్నారు. ఈ మేరకు మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కమిటీ పని చేసే ప్రాంతంలోనే మహిళా ఉద్యోగులపై లైంగిక, ఇతర వేధింపులకు పాల్పడిన వారిపై ఫిర్యాదుల నమోదు చేసి యాక్ట్ 2013 ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అకౌంటెంట్ డి. కళ్యాణి ఉన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన గోడపత్రిక ఆవిష్కరణ..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శుక్ర వారం రోజు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ముద్రించిన గోడ పత్రిక ను ఎస్ జయరాం అదనపు ఉప పోలీసు కమీషనర్, మాదాపూర్ జోన్, సైబరాబాదు ఆవిష్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం, పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన ఎదురయ్యే అనర్థాలను వివరించి, ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు ప్రతి సంవత్సరం 1988 మే 31నుండి ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల 18 రకాల క్యాన్సర్ లకు గురవడంతో పాటు గుండె జబ్బులు, టీబీ, ఊపిరితిత్తులు, అల్సర్, ఉదరకోశ వ్యాధులు, కిడ్నీ , మధుమేహం, దంత, నోటివ్యాధుల లాంటి వాటి బారిన పడతారు. పొగాకు, పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యానికి, సమాజానికి, పర్యావరణానికి, హాని కలుగుతుంది. ఈ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. తద్వారా జీవన ప్రమాణం తగ్గుతుంది. యువతి యువకులలో ఈ ఉత్పత్తుల వినియోగం వల్ల నపుంసకత్వం పెరిగి, సంతానోత్పత్తి సామర్థ్యం కోల్పోతున్నారని, తాజా నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగ విధానం, పొగ వెలువరించేలా వాడడం, సిగరెట్లు, బీడీలు, చుట్ట, హుక్కా లాంటి వాటి ద్వారా, మరియు పొగ లేకుండా వాడడం, ఇందులో పొగాకు ఉత్పత్తులైన పొగాకు నమలడం, గుట్కా, జర్ద, ఖైని, తంబాకు వంటి వాటి రూపంలో వాడుతూ ఉంటారు. పొగాకు పొడిని ముక్కు ద్వారా పీల్చుతూ ఉంటారు. పొగాకు, పొగాకు ఉత్పత్తులు ఏ రూపంలో ఉపయోగించినా, పైన ఉదాహరించిన వ్యాధులకు గురవుతారు. పొగ త్రాగే వారి కంటే దానిని పీల్చే వారికే ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది. వారితో పాటు వీరికి కూడా అనేక వ్యాధులు సంక్రమిస్తాయి.



దీనినే 'సెకండ్ హ్యాండ్ స్మోకింగ్' అని అంటారు. పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల మన దేశంలో లక్షలాదిమంది, ప్రపంచంలో కోట్లాదిమంది మరణాల పాలవుతున్నారు. దీనితో ఆర్థిక ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నారు. కావున మనం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే మన జీవితంలో ఏదైనా సాధించగలుగుతాము. "ఆరోగ్యమే మహాభాగ్యం". కావున మన ఆరోగ్యం మన చేతిలో ఉండాలంటే, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, మద్యపానానికి, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, నిత్యం వ్యాయామం, మెడిటేషన్, యోగ, నడక మొదలగునవి కనీసం 40 నిమిషాలు చేయాలి. సాధ్యమైనంత మేర తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్, పీచు పదార్థాలు అధికంగా ఉండే ఆహారంతో పాటు, పౌష్టిక ఆహారం తీసుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఏ విధమైన అనారోగ్యముగా ఉన్నా , అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనలు పాటించి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు, జనార్ధన్, పాలం శ్రీను, ధర్మసాగర్, జి.వి. రావు, బాలన్న, శ్రీమతి నేమాని విశ్వశాంతి, జీకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సమితి మాజీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండకింది అర్జున్ గౌడ్ మృతి పలువురు ప్రముఖులనివాళి..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ లో శుక్రవారం ఉదయం రాజేంద్రనగర్ సమితి మాజీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండకింది అర్జున్ గౌడ్ పరమపదించారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మరియు బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అర్జున్ గౌడ్ భౌతికకాయాన్ని సందర్శించి వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ గోపీ నగర్ కాలనీ నెహ్రూ నగర్ బాపునగర్ చుట్టుపక్కల కాలనీ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు గోపి నగర్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంతోమంది బీద మధ్యతరగతి కుటుంబాలకు సర్వేనెంబర్ 64/1 ప్రభుత్వ స్థలాన్ని ఇల్లు కట్టుకోవడానికి అప్పటి కీర్తిశేషులు గౌరవనీయులు మాజీ మంత్రివర్యులు పి జనార్దన్ రెడ్డి సహకారంతో ఎంతో మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పియడం జరిగింది. బీద మధ్యతరగతి కుటుంబాలకు ఎన్నో సేవలు అందించిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఈ తరం నాయకులకు ఆదర్శప్రాయుడు అని వారి మృతి పట్ల చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకున్నారు. అర్జున్ గౌడ్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అర్జున్ గౌడ్ భౌతిక కాయాన్ని బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ సీనియర్ జర్నలిస్ట్, నమస్తే శేరిలింగంపల్లి ఎడిటర్ వినయ్ గౌడ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నరసింహ, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు సత్యం, సైదులు యాదవ్, కే నరసింహ యాదవ్, ఆంజనేయులు యాదవ్, గోపాల్ యాదవ్ మరియు ప్రజా ప్రతినిధులు గోపి నగర్ కాలనీ పెద్దలు మహిళలు యువజన నాయకులు వారి పార్థివ దేహం కు శ్రద్ధాంజలి ఘటించారు.



# సమన్వయంతో సమస్యలకు చెక్ ..సరళ హన్మంతరెడ్డి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మండలంలో సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని మిర్యాలగూడ మండల పరిషత్ అధ్యక్షులు నూకల సరళ హనుమంతరెడ్డి కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నూకల సరళ హనుమంత్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ తాగు నీటి సమస్య లేకుండా చేయాలన్నారు. బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమత కోరారు. టీక్యతండా, దీరావత్ తండాలలో బాల్య వివాహాలు ఆపామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం కింద 77 జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తి చేస్తామని ఎంఈఓ ఏం.బాలజీనాయక్ అన్నారు. పచ్చి రొట్ట ఎరువులను తయారు చేసేందుకు జిలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి గుర్రం సరిత తెలిపారు. ఎన్ఆర్ఇజిఎస్ కింద రూ. 1.6కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే బిఎల్ఆర్ మంజూరు చేశారని పిఆర్ ఎఇ ఆదినారాయణ తెలిపారు. అన్ని శాఖలను సమక్షి%శీ%చారు. కార్యకముములో, ఎంపీటీసీలు కె.ఇజ్రాయిల్, ఎ.రజిత ఎల్.అరుణ, వి.రత్నకుమారి చలపతిరావు, ఇ.సుజాత, కె.వెంకటరమణ, ఎ.వెంకటమ్మ, వి.పద్మ, ఎన్.దర్మ, టీ.సైదులు, కొ ఆప్షన్ సభ్యులు బాషామియా, ఎంపీడీఓ యం.శేషగిరి శర్మ, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్ రావు, ఎంపిఓ టీ.వీరారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సహెచ్.భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ పి.పోషయ్య, టైపిస్ట్ ఎండీ.ఫెరోజ్, మండల అన్నీ శాఖల అదికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసి నాయకపోడ్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్, పదవ తరగతిలో 10/10 జిపిఏ వచ్చిన 25 మంది విద్యార్థుల ను అలాగే ఇంటర్మీడియట్ లో 900ల కు పైన మార్కులు వచ్చిన ఇద్దరు విద్యార్థులను, స్పోర్ట్స్ లో కోకో క్రీడా లో మంద రిషిక్, నేషనల్ లో ఆటలో పాల్గొని అడగ ఇంటర్నేషనల్ నేపాల్ ఆడబోవుచున్న క్రీడ కారుణ్ణి సన్మానించి మెమంటో లు ప్రదానం చేశారు,ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా ఆదివాసి నాయకపోడ్ అధ్యక్షుడు, అధ్యక్షులు బండారు భోజన్న, మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శంకర్, జిల్లా ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్షుడు పుట్ట రాజేశ్వర్, మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఆదివాసి నాయకపోడు విద్యార్థిని విద్యార్థులకు చదువు విషయంలో అన్ని విధాల జిల్లా సేవా సంఘం నుండి ఉద్యోగ సేవ సంఘంలో నుండి అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని మీరందరూ కష్టపడి చదివి మంచి ఉన్నత స్థాయిలో ఉండి మంచి ఉద్యోగాలు చేయాలని మన జాతికి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడరు.

# టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో విత్తన షాపులను తనిఖీలు...

## పలు షాపులకు నోటీసులు ఇచ్చిన అధికారులు... దండర్ పత్తి రకాలు 180 ప్యాకెట్లకు.. 1,55,520- రూపాయల విలువ...

## స్థానిక తహసిల్దార్ విశాలాక్షి...మండల వ్యవసాయ శాఖ అధికారి విద్యాకర్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఆరు విత్తన షాపులను శుక్రవారం కలెక్టర్ ఆదేశాల ప్రకారం టాస్క్ ఫోర్స్ టీం గా నియమితులై మండల తాసిల్దార్ విశాలాక్షి, మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డిలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో విత్తనాలకు సంబంధించిన స్టాకు రిజిస్టర్ లను భౌతిక నిల్వలతో పోల్చి చూడడం జరిగింది. అలాగే ఆ విత్తనాలకు సంబంధించిన ఇన్ వాయిస్ లను, డెలివరీ చాలన్ లను, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. డీలర్లు అందరికీ స్టాకు రిజిస్టర్లను ప్రతిరోజు అప్డేట్ చేసుకొని అలాగే రైతులకు విక్రయించిన విత్తనాలను రిజిస్టర్లో నమోదు చేసి మండల వ్యవసాయ అధికారికి ప్రతిరోజు ఉదయం 10 గంటల లోపు తెలియజేయాలని సూచించారు. లూస్ విత్తనాలను కాలం చెల్లిన విత్తనాలను నమ్మినట్లయితే డీలర్లపై తగిన చర్యలు సీడ్ యాక్టివ్ ప్రకారం తీసుకోబడతాయని హెచ్చరించారు. విత్తనాలకు సంబంధించి రికార్డులు సరిగ్గా మెయింటైన్ చేస్తూ బ్లాక్ మార్కెటింగ్ చేయకుండా



ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలను అమ్మాలని సూచించడం జరిగింది. ప్రతి రైతుకు కూడా రసీదు ఇస్తూ రసీదు పై రైతు సంతకం తీసుకోవాలని తెలిపారు. తనిఖీలలో భాగంగా శివశంకర్ ఫర్టిలైజర్స్ బచ్చన్నపేట దుకాణంలో ప్రతి విత్తనాలకు సంబంధించిన మహికో కంపెనీ వారి జుంగి మరియు దండర్ ప్రత్తి రకాలు 180 పాకెట్లకు సంబంధించిన ఇన్వాయిస్ కాపీలు కానీ డెలివరీ ఛానల్ కానీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు కానీ లేని కారణంగా ఆ విత్తనాలకు సీడ్ యాక్టు ప్రకారము స్టాఫ్ సేల్ నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ ప్రత్తి విత్తనాల విలువ %=o%. 1,55,520 గా ఉంది సరియైన ఆధారాలు చూపించలేనందున స్టాఫ్ సేల్ నోటీసు ఇస్తూ భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని హెచ్చరించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ పోలీసు శాఖకు సంబంధించిన అధికారులు తనిఖీలు నిర్వహించడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు జరుగుతాయి. కావున మండలంలోని డీలర్లు అందరూ ప్రతిదీ కూడా సక్రమంగా నిర్వహించుకోవాలని అన్నారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్ నాంపల్లి మనబడి పిలుస్తుంది రండి కదలిరండి

## - అమ్మ ఒడి ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి ఇందిర

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ చదువుకున్న పూర్వ విద్యార్థులను మనబడి పిలుస్తోంది.రండి కదలిరండి.. జిల్లా పరిషత్ హై స్కూల్ నాంపల్లి అమ్మ ఒడి ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి ఇందిర అన్నారు 70 వసంతాలు ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన మనబడి అందుకు విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించినప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థానాలు అధిరోహించి నేటికీ పాఠశాల కీర్తిని గర్వించే విధంగా అనేక సందర్భాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాలలో గుర్తు చేస్తూనే ఉన్నారు అని ఆమె అన్నారు.ఈ క్రమంలో పాఠశాలను మరింత బలోపేతం చేయడానికి పూర్వ విద్యార్థులుగా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని మనస్ఫూర్తిగా మన జిల్లా పరిషత్ హై స్కూల్ కోరుకుంటుంది ఇట్టి విషయాన్ని ప్రతి పూర్వ విద్యార్థి మంచి మనస్సుతో పాఠశాల పట్ల అభిమానంతో తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కాగలరని కోరుచున్నాము అని ఆమె అన్నారు.










# పేదవారి కష్టాల్లో ఎన్ సి సి ట్రస్ట్ ఫౌండర్ మాలోతు సైదా నాయక్





**కోదాడ అక్షిత ప్రతినిధి**

బాలాజీనగర్ డ్రైవర్ పేట కు చెందిన ఇస్లావత్ అమ్మి ( 48 ) ఈరోజు తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది నవ చైతన్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో ధైర్యాన్ని అందించారు. వీరిది బీద కుటుంబం కావడంతో. వీరి కుటుంబానికి ట్రస్ట్ ఫౌండర్ మాలోతు సైదా నాయక్, అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ ద్వారా 5000/- రూపాయలు.అంత్యక్రియలకు. వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ సైదా నాయక్ మాట్లాడుతూ బాలాజీ నగర్ లో పేద కుటుంబాలకు ట్రస్టు చేయూతనిస్తుందని సేవా కార్యక్రమంలో ట్రస్టు ఎల్లప్పుడు ముందుంటుందని ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాపా నాయక్, బర్మావత్ సీతారామ్ సింగ్ వాల్యా నాయక్ , దేవోజీ నాయక్, పంతులు నాయక్, కృష్ణ కాజు శివ, అరుణ్, చైతన్య, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**చేర్యాల,మే 31 అక్షిత ప్రతినిధి:**

హనుమాన్ జయంతి సందర్భంగా శుక్రవారం చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ స్వాములు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా సీతారామచంద్రులను,మరియు ఆంజనేయ స్వామి వారిని పల్లకిలో ఘనంగా శోభయాత్ర నిర్వహించారు. మొదట ఉదయాన్నే హనుమాన్ మాల ధరించిన ఆంజనేయ స్వామి భక్తులు భక్తిశ్రద్ధలతో యజ్ఞాలు నిర్వహించి, గ్రామంలోని వీధుల గుండా శోభ యాత్రను నిర్వహించినారు. ఈ యాత్రలో మహిళల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద, మరియు ప్రజలందరూ బాగుండాలని ఆంజనేయ స్వామిని కోరుకున్నామని తెలిపారు.ఈ శోభ యాత్రలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రైతులకు అవసరమైన విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయి

-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

-విత్తనాలు ఎరువులు పురుగుమందుల దుకాణాల ఆకస్మికంగా తనిఖీ



ఖమ్మం/అక్షిత బ్యూరో :

రైతులకు అవసరమైన విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక బర్మా షెల్ రోడ్ గాంధీ చౌక్ లోని విత్తనాలు ఎరువులు పురుగుమందుల దుకాణాల ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలో స్టాక్ అమ్మకం రశీదులను పరిశీలించారు. స్టాక్ బోర్డ్ లో నమోదులు ఖచ్చితంగా ఉండాలన్నారు. విత్తనాల ప్యాకెట్లు క్యూ ఆర్ కోడ్ లు పరిశీలించారు. దుకాణాల లైసెన్సులు తనిఖీ చేసి స్టాకు అమ్మకం వివరాలు తనిఖీ చేశారు. ఏ పంట విత్తనాలు ఏ రకాలు రైతులు అడుగుతున్నారని దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలుకు వచ్చిన రైతులతో సంభాషించారు. పోయినసారి ఏ పంట వేశారు ఈ సారి ఏ పంట వేస్తున్నది అడిగారు. అన్ని బ్రాండ్ల విత్తనాలు ఒకటేనని ఒకటే బ్రాండ్ అందరూ కొని ఆ బ్రాండ్ విత్తనం డిమాండ్ పెంచి నష్టపోవద్దని ఏ బ్రాండ్ అయిన వాతావరణ పరిస్థితులు నిర్వహణపైనే దిగుబడి వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2024 పంటకు జిల్లాలో అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాల విక్రయం కాకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ అధికారులు పోలీస్ అధికారులతో కలిపి టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామని నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విడిగా ఉన్న సంచులోని విత్తనాలను కొనుగోళ్లు చేయవద్దని. ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోళ్లు చేసిన డీలర్ నుండి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా గుర్థింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లను బిల్లులను పంటకాలం పూర్తయే వరకు భద్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వానకాలం సీజన్ కు గాను పత్తి పంట సాగయ్యే 2 లక్షల ఎకరాలకు అవసరమైన 4 లక్షల ప్యాకెట్లకు గాను జిల్లాలో ఇప్పటికే 4 లక్షల 50 వేల ప్యాకెట్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఇంకనూ లక్షకు పైగా ప్యాకెట్లు తెప్పించడానికి కార్యాచరణ చేశామన్నారు. ఇప్పటివరకు 45 వేల ప్యాకెట్లు మాత్రమే అమ్మకం జరిగినట్లు ఆయన అన్నారు. ఈ వాన కాలంలో వ్యవసాయ శాఖ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలైన జనుము జీలుగ పిల్లి పెసర విత్తనాలను 60 శాతం సబ్సిడీపై అందించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. జిల్లాకు 21 వేల క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనాల కేటాయింపుకు గాను 14 వేల క్వింటాళ్ల జిల్లాకు చేరుకోగా 11 వేల క్వింటాళ్ల అమ్మకాలు జరిగినట్లు 3 వేల క్వింటాళ్లు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంకనూ కావాల్సిన విత్తనాలు త్వరలో రానున్నట్లు ఆయన అన్నారు. విత్తనాల కొరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లాలో అవసరానికి మించి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ప్రశాంతంగా రైతులు కొనుక్కోవచ్చని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు ఖమ్మం అర్బన్ మండలం వ్యవసాయ అధికారి కిషోర్ బాబు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

-ఉపాధ్యాయులకు పిఆర్టీయూ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి పిలుపు

-జూన్ రెండో వారంలో ఉపాధ్యాయ ప్రమోషన్స్ బదిలీలు

-ఈ షెడ్యూల్ లోనే పండిట్ పీఈటీ అప్ గ్రెడేషన్

-టెట్ లేకుండానే ప్రమోషన్స్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

నూతన విద్యాసంవత్సరం ప్రారంభం కాబోతున్న తరుణం లో ఉపాద్యాయులంతా బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వ పాఠశాలలను మరింతగా బలోపేతం చేయాలని పీఆర్టీయూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పీఆర్టీయూ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యం లో శుక్రవారం జిల్లాలోని పీఆర్టీయూ క్రియాశీల కార్యకర్తలకు బాద్యులకు ఖమ్మం లోని న్యూవిజన్ జూనియర్ కాలేజ్ కాన్ఫరెన్స్ హాల్ లో లీవ్ రూల్స్ పెన్షన్ రూల్స్ సంఘ నిర్మాణం సంఘ బలోపేతం తదితర అంశాలపై ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు.

జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సంఘ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్సులు శ్రీపాల్ రెడ్డి బీరెల్లి కమలాకర్ ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ పాల్గొన్నారు. శిక్షణా తరగతులుకు వివిధ మండలాల నుండి 150 మంది ముఖ్య కార్యకర్తలు హాజరైనారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా బడి బాటలో ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులు తల్లిదండ్రులను ఇంటింటికి వెళ్లి కలసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ రెండో వారం లోనే ఉపాధ్యాయ ప్రమోషన్స్ బదిలీలు షెడ్యూల్ విడుదల అవుతుందని ఈ షెడ్యూల్ లోనే పండిట్ పిఇటి అప్ గ్రెడేషన్ పూర్తి అవుతుందని టెట్ లేకుండానే ప్రమోషన్స్ కు అవకాశం కల్పించే విధంగా ప్రాతినిధ్యం చేశామని తెలిపారు. కార్యకర్తలకు సంఘ సీనియర్ నాయకులు వెంకట నర్సయ్య మాజీ జిల్లా అధ్యక్షులు మోత్కూరి మధు జిల్లా బాద్యులు విజయ్ అమృత్ కుమార్ పాపారావు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ



కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు న్యూ విజన్ విద్యాసంస్థల అధినేత సిహెచ్ జీకే ప్రసాద్ నాయకులు ఆర్ బ్రహ్మ రెడ్డి కట్టా శేఖర్ జి సుజాత భారతి పుట్లూరి వెంకటేశ్వరరెడ్డి హుస్సేన్ రెబ్బా శ్రీను డి వెంకటేశ్వరరావు లింగం సతీష్ చింత రాజు వెలి శెట్టి నరసింహారావు పి బాల కృష్ణ వేణుగోపాల్ రెడ్డి రాయల నరసింహారావు బత్తుల వెంకటేశ్వర్లు సయ్యద్ షఫీ ఆంజనేయులు సుదర్శన్ హరి కిరణ్ చిన్న కేశవరెడ్డి అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్సులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ పొందిన ఎఆర్ ఎస్సైను ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఉద్యోగ విరమణ పొందిన ఎ ఆర్ ఎస్సై యండీ గౌష్ పాషా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే కాని తన వ్యక్తిత్వానికి కాదని మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. శాఖపరంగా రావలసిన బెన్ఫిట్స్ త్వరితగతిన అందిచేలా చర్యలు తీసుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో ఆరై కామరాజు పోలీస్ అసోసియేషన్ వేంకటేశ్వర్లు మోహన్ రావు పంతులు ఎ ఆర్ ఎస్సై సంగయ్య పాల్గొన్నారు.



# నాణ్యమైన విత్తనాలు, ఎరువులను రైతులకు విక్రయించాలి...





## రైతు సేవా కేంద్రం, ఎరువుల దుకాణాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పర్యవేక్షణ...

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం నాడు, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) మండలంలో గల తిరుమల ఫెర్టిలైజర్స్ డిపో, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం - %శ్రీశ్రీ% లను, చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామంలో గల అన్నపూర్ణ ఏజెన్సీస్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించారు. నకిలీ విత్తనాలను విక్రయించరాదని, రైతులకు విత్తనాల కొనుగోలు బిల్లులను అందించాలన్నారు. అలాగే అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి, ఏ రకమైన పత్తి విత్తనాలైనా దిగుబడి ఒకే రకంగా ఉంటుందని, అన్ని రకాల పత్తి విత్తనాలు మంచివే అని, సాగు పద్ధతులు, భూమి లోపల ఉన్న బలం ఆధారంగా పంట దిగుబడి ఆధారపడి ఉంటుందని, రకాలను బట్టి కాదని రైతులకు సూచించారు. అలాగే రిజిస్టర్లను తనిఖీ చేసి, రోజువారీ విక్రయాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. అదే విధంగా పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులతో ఫోన్లో తానే స్వయంగా మాట్లాడగా, మద్దతు ధరకే విత్తనాలను కొనుగోలు చేసినట్లు రైతులు కలెక్టర్ కు తెలపడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చిల్పూర్ మండలం పరిధిలో గల ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులను కలెక్టర్ పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిలో భాగంగా తాగునీటి సంపులు, మరుగుదొడ్లు, వాటికి అమర్చిన ద్వారబంధాలు, గడియలు, వాష్ ఏరియా ప్లాట్ ఫాం, నల్లాలను పరిశీలించి, సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అలాగే తరగతి గదుల్లోని ఫ్యాన్ లు, లైట్ లను పర్యవేక్షించి, విద్యుత్ సరఫరా వైర్ లైన్ లను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా అమర్చాలన్నారు. అదే విధంగా ఈ పనులన్నింటిలో మరింత వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని తెలిపారు. ఈ తనిఖీలో ఆయన వెంట డీఏఓ వినోద్ కుమార్, చిల్పూర్ ఎంపిడిఓ వేణు గోపాల్ రెడ్డి, ఇతర అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్ పర్యవేక్షణ పోలీసులదే

## ఆర్మూర్ పురపాలక సాధారణ సమావేశం

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి :**

ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం ఏర్పాటుచేసి 39 అంశాల ఎజెండాపై చర్చించడం జరిగిందని అలాగే ఆర్మూర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటైన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటైనందున ట్రాఫిక్ సిగ్నల్ వారే పర్యవేక్షించాలని పాలకవర్గ సభ్యులు సమావేశంలో మాట్లాడారు. మున్సిపాలిటీలో గతంలో జరిగిన ఇంటి నంబర్ల అక్రమాలపై జి.వి నరసింహారెడ్డి నిలదీశారు. సాధారణ సమావేశానికి సహకరించిన పాలకవర్గానికి చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ షేక్ మున్ను, మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్లు. మున్సిపల్ అధికారులు. పాల్గొన్నారు.






# మాడుగులపల్లిలో గుట్కాల నిషేధం అమలయ్యేనా ?

### విచ్చలవిడిగా గుట్కాల అమ్మకాలు

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు కొందరు యువకులు అలవాటు పడి ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోతున్నారు

**అక్షిత ప్రతినిధి మాడుగుల పల్లి:**

రోజురోజుకు సమాజపరంగా పరిజ్ఞానం టెక్నాలజీ పెరుగుతుంటే మేమేం తక్కువ అంటూ కొంతమంది టెక్నాలజీకి దీటుగా సంఘవ్యతిరేక కార్యకలాపాలకు పాటుపడుతున్నారు. ఇది గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపింది. తాజాగా గుట్కాలను నిషేధిస్తూ ఉత్తర్వు జారీ చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులు కావాలని మాలాగా వ్యవసాయ కూలీలుగా, అడ్డమీది కూలీలుగా, లేబర్లుగా మిగలకూడదనే దృఢ సంకల్పంతో రాత్రనక, పగలనక తిండి తిన్నా, తినకపోయినా కష్టపడి తమ పిల్లలను చదివిస్తున్నారు .కానీ కొంతమంది పిల్లలు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించక సోపతి తొవ్వనాశనం అన్నట్లుగా కొంతమంది వ్యసనపరులతో స్నేహం చేసి దురాలవాట్లకు దగ్గరై తమ బంగారు భవిష్యత్తును చేతులారా కుప్పకూల్చుకుంటున్నారు. కొందరు తాగుడుకు బానిసలై ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుని ఆసుపత్రుల పాలవుతున్నారు. మరికొందరు మొబైల్లలో గేమ్స్, బెట్టింగ్స్ ఆడి లక్షల్లో అప్పులు చేసి తమ తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన ఆస్తులు అమ్మి అప్పులు తీర్చారంటే పరిస్థితి ఎంత వరకు దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటివారు మన పరిసర ప్రాంతాల్లో ఉన్నారు. కొంతమంది వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని అక్రమ వ్యాపారాలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. యువత తాగుడుకు బానిసలై చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతుంటే ఇద్దరు పిల్లలతో 20 సంవత్సరాల మహిళ వితంతువుగా మారాల్సిన పరిస్థితి ఏర్పడింది .అంటే సమాజం ఎటు పోతుందో సిగ్గు పడాల్సిన పరిస్థితి ఉంది. 20 సంవత్సరాలకే విధవరాలుగా మారిన ఆ తల్లిని అడిగితే తన బాధ వర్ణనాతీతం అని కోడున విలపించిన వారు ఉన్నారు. ఇలాంటి పరిస్థితులు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్నాయి. నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండల కేంద్రం కూడలి కావడంతో ఇక్కడికి వ్యాపారపరంగా, వాహనాలు భారీ ఎత్తున వాస్తు పోతూ ఉంటారు. ఇక్కడ విచ్చలవిడిగా గుట్కాలు, బెల్ట్ షాపులలో మద్యం గంజాయి, పేకాట, ఆన్లైన్ బెట్టింగులు వంటివి జరుగుతుంటాయి. ఇటీవల మండల కేంద్రంలో డబ్బు వడ్డీలకి ఎక్కువ తీసుకొని వస్తున్నారని పలుమార్లు కథనాలు కూడా వచ్చాయి ఇటీవల కొందరు యువకులు రాత్రి వేళలో ప్రధాన రహదారిపై వాహనాలు ఆపి మద్యం సేవించడం కూడా జరుగుతుంది. కిరాణం షాపులలో, హోటల్లో మేమేం తక్కువ అంటూ ధనార్జనే ధ్యేయంగ పెట్టుకొని నకిలీ నిత్యావసర వస్తువులు, రుచి కోసం హానికరమైన రంగులు కలిపి ప్రజల ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తున్నవారు ఉన్నారు. మాడుగుల పల్లి లో రాత్రి వేళలో మంచినీళ్లు దొరుకుతాయో లేదో కానీ మద్యం ఏరులై పారుదుందని, దీనికి తోడు గంజాయి సిగరెట్లు వంటివి దొరుకుతాయని భాహటంగానే చెప్పుకుంటున్నారు. కొంతమంది యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా కృంగిపోతున్నారు. గతంలో ఇక్కడ గుట్కాలు, గంజాయి, మద్యం వంటివి ఎన్నో సందర్భాలలో పట్టుబడ్డాయి. స్థానిక పోలీసులు గట్టి నిగా ఏర్పాటు చేసి ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు .



# కౌంటింగ్ సరళి పై సిబ్బంది కి అవగాహన అవసరం: ఏ ఆర్ ఓ,బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, అక్షిత బ్యూరో:





కౌంటింగ్ సరళి పై సిబ్బంది కి అవగాహన అవసరం అని ఏ ఆర్ ఓ/బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో కౌంటింగ్ విధానం పై కంప్యూటర్ ఆపరేటర్ లు సిబ్బంది కి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో ఏ ఆర్ ఓ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఏ ఆర్ ఓ మాట్లాడుతూ 15- వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధి లోని 106-వరంగల్ (తూర్పు) నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సరళి గురించి ఎన్ కొర్ టీం టాబ్యులేషన్ తో పాటు స్ట్రాంగ్ రూమ్ నుండి ఈవిఎం లను టేబుళ్ళ వారీగా 14 టేబుళ్ళ పైకి ఏ విధంగా చేరుకోవాలి అనే అంశాలను గురించి కౌంటింగ్ ప్రక్రియ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణ తరగతులలో భాగం గా వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధికి సంబంధించి 230 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్ లను ఏర్పాటు చేసి 16 రౌండ్ లలో కౌంటింగ్ నిర్వహించడానికి 14 రౌండ్లలో మొదటి రౌండులో పోలింగ్ కేంద్రం నెంబర్ 1కు రెండవ పోలింగ్ కేంద్రం 2 నకు పద్ధతిలో ఒక్కో రౌండ్ కు 14 టేబుల్లలో కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని కౌంటింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసిన ఏ ఆర్ ఓ కంట్రోల్ యూనిట్ ( సి యు)పై ఉన్న పింక్ పేపర్ సీల్ గ్రీన్ పేపర్ సీల్ అడ్రస్ ట్యాగ్ ను 17(సి) లను సరిచూసుకొని కౌంటింగ్ ఏజెంట్లకు చూపించిన తర్వాతనే కౌంటింగ్ ప్రారంభించాలని కౌంటింగ్ లో ఏదైనా సమస్య ఏర్పడి పక్కకు ఉంచిన సి యు లను అనగా మొత్తం ఓట్లు సరి పోల్చబడక పోతే పోలింగ్ అనంతరం క్లోజ్ బటన్ ను నొక్కక పోయి ఉన్న వాటిని పక్కకు ఉంచాలని అలాగే ర్యాండం గా ఎంపిక చేసిన 5 వివి ప్యాట్లను ఎంపిక చేసే విధానాన్ని ఏఆర్ఓ సిబ్బంది కి వివరించారు కౌంటింగ్ అనంతరం నిర్వహించే సీలింగ్ ప్రక్రియ నిర్వహించే విధానాన్ని ముఖ్యమైన పేపర్లు ఐన ప్యాకెట్ వన్ నుండి ప్యాకెట్ నాలుగు వరకు ప్యాక్ చేసే విధానం తో పాటు ఏ విధంగా స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలి కౌంటింగ్ అనంతరం డిస్టిక్ వేర్ హౌస్ గోదాం కు పంపాల్సిన వివి ప్యాట్లు వాటి స్లిప్ లను తీసి బ్లాక్ కవర్ లో ఉంచి ప్యాక్ చేసి ట్రంకు పెట్టెలలో విడివిడిగా ఉంచాలని ప్రతి ఒక్క కౌంటింగ్ సిబ్బంది క్రమశిక్షణను పాటించాలని కౌంటింగ్ కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్ల కు అనుమతి లేదని ఒకవేళ తీసుకువస్తే మొబైల్ ఫోన్లను కౌంటింగ్ కేంద్రం బయట ఉన్న మొబైల్ స్టోరేజ్ కేంద్రంలో భద్రపరచుకుంటు కౌంటింగ్ రహస్యతను కాపాడాలని కౌంటింగ్ విధానం లో నిబంధనలు ఉల్లంగించినట్లయితే సెక్షన్-128 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఆర్ఓ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్లు ఇక్బాల్ నాగేశ్వరరావు ఎన్నికల డి టి సుభాన్ మాస్టర్ ట్రైనీలు సందీప్ కుమార్ నాగరాజు నాగేశ్వరరావు ఐటి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాల దోపిడిని అరికట్టాలి... ఎస్ ఎస్ యు



యాదాద్రి భువనగిరి జిల్లా అక్షిత బ్యూరో

ఇంజనీరింగ్ కళాశాల దోపిడిని అరికట్టాలని శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి గారిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.. అనంతరం స్వేరో స్టూడెంట్ యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ మొగిలిపాక నవీన్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాల దోపిడీ ఇంతకింతకు ప్రతి సంవత్సరం పెరిగిపోతుంది మేనేజ్మెంట్ కోట సీట్లు ప్రతి సంవత్సరం బీ కేటగిరిలో కేటాయించినటువంటి అడ్మిషన్లను కాలేజీ యాజమాన్యం ముందస్తుగా సీట్లను బ్లాక్ చేపించి వాటిని కూడా లక్షలకు లక్షలు పేరెంట్స్ నుండి వసూలు చేస్తున్నాయి ఇది ఏమని అడిగే నాథుడే ఈ తెలంగాణ రాష్ట్రంలో కరువయ్యారు బి కేటగిరిలో కేటాయించిన సీట్లను కూడా కౌన్సిలింగ్ ద్వారా కేటాయించే అవకాశం ఉన్న ఇక్కడున్నటువంటి తెలంగాణ రాష్ట్రన్ని పాలిస్తున్నటువంటి ప్రభుత్వాలు కాలేజీ యాజమాన్యాలతో కుమ్మక్కై వాటిని కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించకుండా లక్షల కోట్లకు దందాలు చేస్తూ ఇవాళ కష్టపడి తెచ్చుకున్నటువంటి తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిచ్చేటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది విద్యార్థుల బలిదానాలతో నిర్మించుకున్నటువంటి ఈ తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు ఉచిత విద్య అందించాల్సిన ప్రభుత్వం ఇవాళ కాలేజీ యాజమాన్యాల తో కుమ్మక్కై ఇవాళ ఇంజనీరింగ్ కౌన్సిలింగ్లలో లక్షల కోట్లు వసూలు చేస్తూ బి కేటగిరి సీట్లను అమ్ముకుంటూ ఇవాళ దందాలకు పాల్పడుతున్నారు లేనియెడల స్వేరో స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్య వ్యవస్థను మొత్తం దిగ్బంధం చేస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిద్ధార్థ దారమల్ల ప్రకాష్ అందే అజయ్ సాగర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకలి నాంచారమ్మ దేవాలయం వెంచర్‌లోనే నిర్మించాలి... ఎరుకలి కులస్థుల డిమాండ్

వరంగల్, అక్షిత బ్యూరో:

హనుమకొండ జిల్లా ఖాజీపేట మండలం మడికొండ గ్రామ శివారు వరికుంట వెనకాల కొత్త వెంచర్ చేస్తుండగా అందులో వీరనారి ఎరుకలి నాంచారమ్మ విగ్రహము ఉన్నదనీ అట్టి విగ్రహము గౌడ సంఘం పెద్దలు కాటమయ్య విగ్రహం అని విగ్రహ పూజలు చేసి తీసుకొని పోయి ఎల్లమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసుకుంటామనీ అక్కడికి వెళ్లేసరికి అట్టి విగ్రహము వీరనారి ఎరుకలి నాంచారమ్మ విగ్రహము అని తెలియ టం చేత ఎరుకలి కులస్తులు తమ తల్లి విగ్రహము అని సంతోషంతో 14 రోజుల నుండి పూజలు చేసి శివశక్తులతో పూనకాలు చేయుచుండగ ఆ తల్లి పూనకాల్లో తల్లి నాకు ఇక్కడనే గుడి కట్టించి నాకు పూజలు చేస్తే మీకు మీ ఊరికి మంచి జరుగుతుందని చెప్పి ఉన్నదనీ ఆ పూనకాల వలన నమ్మకంతో తాము వెంచర్ యజమానులతో కలిసామనీ కలిసిన వారిలో నార్లగిరి రామలింగం మాట్లాడుతూ నాంచారమ్మ గుడికి ఖచ్చితముగా వెంచర్ వాళ్ళు భూమిని కేటాయించాలని కోరగా గుడిని వారు తప్పక గుడి కట్టిస్తామని డిమాండ్ చేశారు అదేవిధంగా గడ్డం అశోక్ మాట్లాడుతూ తాతల ముత్తాతల కాలంలో ఊరు పెండ్లి వాగు వద్ద పెద్దమ్మ గుడి వద్ద పాత ఊరు ఉండేదనీ అక్కడ అప్పుడు గత్తర అని అంటువ్యాధి అంటే ఇప్పుడు కరోనా లాంటిది వచ్చి కత్తెర వచ్చి అందరూ చనిపోతున్న సమయం లో ఊరు ఖాళీ చేసి ఇక్కడ ఊరును పొందించినారనీ తమ తాతలు చెప్పేవారనీ కునుకు ఎరుకలి కులస్తులు మాట్లాడుతూ తామకు కూడా అన్ని కుల సంఘాల మాదిరిగా గుడులు కట్టించినారనీ అదే విధంగా మా కులానికి కూడా మా దేవతా గుడి కట్టి వాళ్ళని వెంచర్ వారిని మేము డిమాండ్ చేస్తున్నామనీ ఈ వెంచరీ ద్వారా మాకు గురవత్తు శాఖ వారు కూడా సహకరించాలని మా వెరకల సంఘం తరపున కోరుచున్నామనీ సంఘం పెద్దలు మానుపాటి సారయ్య దేవర సారయ్య వెంకటేశం సారయ్య పుష్ప వెంకటయ్య మిగతా సంఘం నాయకులు పాల్గొన్నరు.



## గోశాల నిర్మాణానికి 10 వేలు విరాళం అందజేసిన మారేపాకుల నగేష్ గౌడ్

నాంపల్లి, అక్షిత న్యూస్:

మండలంలోని మాదాపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ఆధ్వర్యంలో నిర్మించిన గోశాలకు మారేపాకుల నగేష్ సరిత దంపతులు పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. శుక్రవారం ఉదయం హెూమం జరిపి రామాయణం దర్శించుకున్నారు. అనంతరం మారేపాకుల నగేష్ మాట్లాడుతూ గోవులను దేవత రూపముగా భావిస్తామని అందుకే గోవులకు ఎక్కువ పూజలు చేస్తారని గోశాలకు ప్రాధాన్యత ఇచ్చి గోసాలను పెట్టారని రామయ్యను దర్శనం తర్వాత భక్తులు గోశాలను చూస్తారని గోతల్లులతో కొద్దిసేపు గడిపి గోమాత ఆశీర్వాదం తీసుకుంటారని గోశాల నిర్వహణ చూసిన భక్తులు కూడా గోదానం చేస్తం అని ముందుకు వస్తారని అలా ఒకటి రెండు మొదలై వందల సంఖ్యలో చేరాలని ఆయన అన్నారు.



# జనగణన తర్వాతే స్థానికం ' ఎన్నికలు చేపట్టాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బిసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలుతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం యాద్గారపల్లి గ్రామంలో ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశీ అధ్యక్షతన జరిగిన జిల్లా ఎంసిపిఐయు సమావేశంలో వారు మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు ఆధిపత్య పెట్టుబడిదారీ పార్టీలు ఎన్నికలను లాభసాటి వ్యాపారంగా మార్చాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి జనాభా ఎక్కువగా ఉన్నా బిసి జనగణన చేయాలంటే పాలకులు ముందడుగు వేయడం లేదన్నారు. బిసి కులాల ఓట్లు దండుకొని గద్దెనెక్కడానికి ఎన్నికల ముందు బిసి కులాలపై ప్రేమ చూపించి ఎన్నికల తర్వాత పట్టించుకోవడం లేదన్నారు. బిసి కులాలను రాజకీయ ఆర్థిక సామాజికంగా విస్మరిస్తున్నాయన్నారు. బిసి కులాలకు రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు లేకపోవడం వల్లనే బిసి కులాలు వెనుకబాటుకు కారణం అయిందన్నారు. బిసి జనగణన చేయాలని బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జూన్ 11న నల్గొండలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని బిసి సంఘాలను కోరినారు. సమావేశంలో జ్యోతి, చంద్రకళ, కిరణ్, భరత్,మోహన్, ఆశీర్వాదం, వీరన్న పాల్గొన్నారు.

# వైద్య శాఖలో విశిష్ట సేవలు

**అందరి మన్ననలను పొందిన డాక్టర్ కొండలరావు**

**కలెక్టర్ హరి చందన**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విశిష్ట సేవలు అందించి అందరి మన్ననలను పొందిన డాక్టర్ కొండలరావు అభినందనీయులని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



అన్నారు.నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా సేవలందించి శుక్రవారం పదవి విరమణ పొందిన సందర్భంగా స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన డాక్టర్ కొండలరావు పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ కొండలరావును శాలువా,పుష్ప గుచ్ఛం, జ్ఞాపికలతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ కొండలరావు సేవలు మరువలేనివని అన్నారు. ఉద్యోగ పదవీ విరమణ అనంతరం కొండలరావు దంపతులు సంతోషంగా జీవితం గడపాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది హాజరై పదవి విరమణ పొందిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావును శాలువాలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానించారు.



# రైతాంగానికి కావలసిన ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు అందుబాటులో ఉంచాలి

**నకిలీ విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి.**

**రైతు బంధు సహాయం వెంటనే చెల్లించాలి.**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్.**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

రైతాంగానికి కావలసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందుబాటులోఉంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వికాస్ బి ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన సిపిఎం జిల్లా కార్య వర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులు పంట వేసేందుకు సంసిద్ధులు అవుతున్నారని,ప్రభుత్వం నాణ్యమైనవిత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి ఏటా మార్కెట్ లో నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు అనేక విధాలుగా ఆర్థికంగా నష్టపోతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ విత్తనాలు లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్స్ షాపులపై దాడులు నిర్వహించి నకిలీ విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు అమ్ముతున్న డీలర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న దృశ్య ప్రభుత్వం వెంటనే రైతు బంధు నిధులు రైతుల అకౌంట్ ల లో జమ చేయాలని కోరారు. ప్రభుత్వం అన్ని రకాలవిత్తనాలు, పురుగుల మందులు, క్రిమిసంహారక మందులు సబ్సిడీ ధరలకే అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. రుణమాఫీ వెంటనే చేసి రైతులను రుణవిముక్తి చేయాలని సూచించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జి. నాగయ్య, మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు,పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖగోళం లో జరిగే అద్భుతాలను ఆవిష్కరిస్తూ అవగాహన కల్పించడమే..

## ఆర్కిడ్ స్కూల్ లో ఖగోళంపై వైజ్ఞానిక ప్రదర్శన..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బాచుపల్లి.(బౌరంపేట్ ) కంపస్ లోఆర్కిడ్ ఇంటర్నేషనల్ స్కూల్ గో కాస్మో యువర్ టికెట్ టూ స్పేస్ పేరుతో శుక్రవారం కె12 ఎడ్యుకేషనల్ చైన్ ను లాంచ్ చేశారు,అనంతరం గో కాస్మో అస్ట్రోనోమీ ఫెయిర్ ను నిర్వహించారు,మూడు రోజుల పాటు జరిగే స్పెసెల్ ఈవెంట్ లో వివిధ ప్రాంతాలనుండి విద్యార్థుల తో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు,బాచుపల్లి క్యాంపస్ లో జరిగే ఈవెంట్ కు ముఖ్య అతిథిగా ఆర్కిడ్ ద ఇంటర్నేషనల్ స్కూల్ వైస్ ప్రెసిడెంట్ అన్నా మారియా నోరోన్హా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గో కాస్మో వంటి స్పెస్ ఎక్స్ప్లోరేషన్ ఫెయిర్ లలో పొందవలసిన ఎక్స్పోజర్ ప్రాముఖ్యతను వివరించారు విద్యార్థులకు చిన్నతనం నుండే ఖగోళం లో జరిగే అద్భుతాలను ఆవిష్కరిస్తూ వారికి అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు,తమ పాఠ శాలలో జరిగే స్పెస్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఎక్స్ ట్రా క్యాలుక్యులర్ ఆక్టివిటీ గా ఉపయోగ పడుతుందన్నారు, ఇప్పటికే బెంగుళూర్,ముంబై,పూణే లలో నిర్వహించినట్లు తెలిపారు,అస్ట్రోనోమి ఫెయిర్ అనేది ఒక ఈవెంట్ మాత్రమే అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తాబుస్సుమ్ ఖైదీ,హైదరాబాద్ జోనల్ హెడ్ ఎస్ రవినాయక్,ఆస్ట్రోనోమి ఆకాడమిక్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్.అజిత్ సింగ్,విద్యార్థులు పాల్గొన్నారు..

